60th Year of Publication వజ్రోత్సవ సంవత్సరం

జమీన్ రైతు

ESTD. 1930
Regd. No. H. NL. 16
సంపుటి: 60 సంచిక: 58
1-9-1989
నెల్లూరు
శుక్రవారం
12 పేజీలు రూ 1.50

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు • సంపాదకుడు : నెల్లూరు డోలేంద్రప్రసాద్ • మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

స్వాహా చేసిన సాగరం!

అశుభంశుభం తెలియని నలుగురు పసి కూనలను

మైపాడు సముద్ర తీరంలో ఘోరమైన విపత్తు!

27 తేది, ఆదివారం సాయంత్రం మైపాడు సముద్రతీరంలో నలుగురు పసి కూనలు అమాయకంగా, అన్యాయంగా ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఈ నలుగురూ నెల్లూరులోని కోరా కోచింగ్ సెంటర్ విద్యార్థులు. నలుగురూ కాంగ్రెస్ నాయకుల పిల్లలు; నలుగురూ సంపన్న కుటుంబీకుల బిడ్డలు; అశుభం శుభంతెలియనివారు.

పిడుగులుగురూ — ఆదాలవెంకటరమణా రెడ్డి, చిల్లకూరు శ్యామసుందరరెడ్డి, మేనకూరు శ్రీనివాసులురెడ్డి, చదలవాడ శ్రీనివాసతేజ — కోరా కోచింగ్ సెంటర్‌లో ఇంటర్మీడియట్ చదువుతున్నారు. 27 తేది ఆదివారం మధ్యాహ్నం పిదప, మరొక ఇద్దరు విద్యార్థులతో కలిసి మైపాడుబీచ్‌కు వెళ్ళాలనుకున్నారట. వెంకటరమణారెడ్డి ముందుగా తమ స్నే[illegible] కాడ కో సం నుంచి జీపు తీసుకున్నారు. డ్రైవరుతో కలిసి ఏడుగురు, సాయంత్రం 3 గంటల సమయంలో నెల్లూరులో బయల్దేరి మైపాడు వెళ్ళారు. బీచ్ దాదాపు నిర్మానుష్యంగా వుండిందట. ఈ పిల్లలందరూ మొదట కొద్దిసేపు సముద్రస్నానం చేశారట. తర్వాత వారి దృష్టి ఒడ్డున వదేసివుంచిన తెప్పలపైకి



యం. శ్రీనివాసులురెడ్డి సిహెచ్. శ్యామసుందరరెడ్డి సిహెచ్. శ్రీనివాసతేజ ఎ. వెంకటరమణారెడ్డి

ప్రయత్నం చేశారట; వారి కంపెనీ మేనేజర్ ఇవ్వలేదు; ట్యాక్సీలో పోవాలనుకున్నారట; ఇంతలోగా జె కె రెడ్డి కుమారుడు కన్పించడంతో అతన్ని అడిగి వారిఇంటి

ఆరోజు స్థానిక పట్టపువాళ్ళకు ఏదో పండగట. అందువల్ల తీరంలో వారెవ్వరూ లేరు. మామూలుగా ఆదివారం బీచ్‌లో వుండేజనంకూడా పెద్దగా కన్పించలేదట.

పోయింది. లాక్కువచ్చేసివుంచిన ఒకతెప్ప కొయ్యను కష్టపడి అలలదగ్గరకు ఈడ్చుకొని పోయారట దాని పై సముద్రంలో షికారు పోవాలనుకున్నట్లున్నారు. అయితే ఇద్దరుపిల్లలు ఆ తెప్పకొయ్యపై: ఎక్కడానికి భయపడి ఒడ్డునే నిలబడిపోయారట మిగిలిన నలుగురూ సాహసించి, కొయ్యపైకి ఎక్కి అల్లోకిపోయారు.

అంతే; క్షణంలో పరిస్థితి మారిపోయింది. అప్పటివరకు నవ్వులు, చిందులు, కేరింతలుగా వుండిన వాతావరణాన్ని విషాదం క్రమ్మేసింది. అలలపైన నాలుగు కాలలుకూడా పోకముందే తెప్పకొయ్య

—కొరవ 7వ పేజీలో

పచ్చచొక్కా తొడిగే ప్రతివాడికీ దేశంటిక్కెట్‌పై ఆశలున్నాయి!

కావలి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ కంటే తెలుగుదేశం పార్టీలోనే రద్దీ ఎక్కువగావుంది. సగం మంది కొత్త వారికి అవకాశమని, ఈసారి రాజకీయవాదులకంటే ఎన్టీఆర్ అభిమానులకే అధిక అవకాశమని వార్తలు వస్తుండటంతో పచ్చ చొక్కా తొడిగే ప్రతివాడికీ ఎమ్మెల్యే టిక్కెట్‌పై ఆశ కల్గుతున్నది.

నిజానికి మామూలు రాజకీయవాదుల కంటే వ్యాపారులు, ఇతరత్రా సంపన్నులైనవారు తెలుగుదేశం టిక్కెట్టుకోసం అధికంగా ఆరాటపడుతున్నారు. మామూలు సర్పంచ్‌లు, మున్సిపల్ కౌన్సిలర్లు, తెలుగుదేశం మండలకమిటీ అధ్యక్షులు, సహకార సంస్థల చైర్మన్లు...ఇట్లా ఒకరేమిటి అన్నిస్థాయిలలో, అన్నివర్గాలలో పార్టీ టిక్కెట్లపై మోజువుంది. పార్టీ అగ్రనాయకత్వం ఆలోచన ఎట్లున్నదన్న సంగతిమాత్రం ఎవరికీ తెలియదు.

జిల్లాతెలుగుదేశంపార్టీ గతవారం సమావేశమై, తమ తరఫున గండిపేటకు ఒక జాబితా సమర్పించింది. వారు సూచించిన పేర్లివి. ఉదయగిరి: కంభం విజయరామిరెడ్డి, సుంకర హనుమంతరావు; కావలి: గొట్టిపాటి కొండపనాయుడు, మునిసిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్. ప్రభాకరనాయుడు; ఆత్మకూరు: ఆనం రామనారాయణరెడ్డి, అల్లారెడ్డి కృష్ణారెడ్డి; రాపూరు: ఆనం రామనారాయణరెడ్డి, యల్లసిరి శ్రీనివాసులురెడ్డి, దేగా నారసింహారెడ్డి; సర్వేపల్లి: ఆనం రామనారాయణరెడ్డి, దేగా నారసింహారెడ్డి, పూండ్ల చక్రపాణిరెడ్డి, సిద్దవరపు మధుసూదనరెడ్డి;

- శ్రీనివాసులు రెడ్డిపై చంద్రశేఖరరెడ్డిని, సంజీవరెడ్డిపై వివేకానందరెడ్డిని నిలబెట్టాలని దేశం ప్రయత్నం?
- సర్వేపల్లిపైనే అందరి కన్ను
- ఎన్నికల బరిలోకి మాగుంట సోదరులు!

నెల్లూరు: టి. రమేష్‌రెడ్డి, పత్తి రవీంద్రబాబు; కోవూరు: ఆనం వివేకానందరెడ్డి, నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి; వెంకటగిరి: నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, వెంకటగిరి రాజా కుటుంబీకులలో ఒకరు; అల్లూరు: బెజవాడ కళ్యాణమ్మ; గూడూరు: బల్లి దుర్గాప్రసాద్, దాసు; సూళ్ళూరుపేట: పత్తి వసెమ్మ.

మాకందినంతవరకు పేర్లివి! ఇల్లాగ సూళ్ళూరుపేటలకు సంబంధించి ఇతర పేర్లుకూడా కొన్ని వున్నట్టున్నాయి కాని మాకు తెలియలేదు. ఈజాబితా కేవలం జిల్లాకమిటీ చేసిన ప్రాథమిక సిఫార్సు మాత్రమే. జిల్లాలో మిత్రపక్షాలకు బహుశా రెండుసీట్లు ఇవ్వవలసివుంటుంది. అవేవి అన్న విషయం నిర్ణయించడానికి జిల్లాకమిటీ చొరవ తీసుకోలేదు. ఇటు సి.పి.ఎం., అటు బిజెపిపార్టీలు స్థానిక దేశం నాయకులకు తమ ప్రాధాన్యతల విషయం చెప్పినట్లు లేదు. వారి చర్చలు, సంప్రదింపులు రాష్ట్రస్థాయిలో జరుగుతున్నట్టున్నాయి.

వ్యక్తిగతంగాచూస్తే మాజీ మంత్రి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి ఈసారి రాపూరుపట్ల సుముఖంగాలేరు. రాపూరు నియోజకవర్గం చాలా విశాలమైనది. నెల్లూరు టౌన్ నుంచే ప్రారంభమౌతుంది. మంత్రిగా ఇతర నియోజకవర్గాల పర్యటన బాధ్యత కూడా తనపై పడుతుందికాబట్టి రాపూరులో పోటీ చేస్తే తనకు వ్యవధి దొరకదని ఆయన భావనట. తమ కుటుంబానికి సాన్నిహిత్యం కల్గినవ్యక్తులు, గ్రామనాయకులు అధికంగా వున్న సర్వేపల్లి నియోజకవర్గం తనకు తగినదని ఆయన ఆశిస్తున్నారట.

ఎందువల్లనో సర్వేపల్లి ఇటు కాంగ్రెస్ వాదులకు, అటు తెలుగుదేశం వాదులకు కూడా 'సులభంగా' కనిపిస్తూ రెండు పార్టీల నాయకులూ మొదటకోరుకుంటున్న నియోజకవర్గంఅదే! తెలుగుదేశంలో రామనారాయణరెడ్డి తర్వాత సర్వేపల్లిని ఆశిస్తున్ననాయకులు - దేగా నారసింహారెడ్డి, టి. రమేష్‌రెడ్డి, యల్లసిరి శ్రీనివాసులరెడ్డి. మాగుంట సోదరుల బావమరిది, సిద్ధవరపు మధుసూదనరెడ్డి పేరు సర్వేపల్లికి వినపడటం విశేషమే! రాజకీయ వాదులను కొనుగోలుచేసే సత్తా వున్న కుటుంబం వారిది; అన్ని పార్టీలవారూ వారికి మిత్రులే! ప్రత్యక్ష రాజకీయాలలోకి రావడానికి ఎందుకు పూనుకుంటున్నారో తెలియదు. బహుశా, బెజవాడ పాపిరెడ్డిగారి ప్రోత్సాహం, ప్రమేయం వుండివుండవచ్చు. ఎన్నికలలో సామాన్యులకు అందుబాటులో వుండని కుబేరుల ప్రవేశం సమంజసమా అన్న మీమాంసను ప్రక్కనబెడితే, మధుసూదనరెడ్డి ఎమ్మెల్యే కాదగిన యోగ్యుడు సంస్కారవంతుడు. మాగుంట సోదరులు ముందుకు వస్తే, పూండ్ల చెంచయ్య వెనక్కు తగ్గుతాడనుకుంటాము.

జిల్లాలో నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఓటమిని తెలుగుదేశం అగ్రనాయకులు లక్ష్యంగా పెట్టుకొనివున్నారని వినికిడి. శ్రీనివాసులురెడ్డి ఎక్కడ పోటీచేసే, అక్కడ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డికి టిక్కెట్ ఇవ్వవచ్చునంటారు. ఆనం సంజీవరెడ్డిగారు పోటీకి దిగితే ఆనం వివేకానందరెడ్డిని ప్రత్యర్థిగా నిలబెట్టాలనే తలంపు వుందట. రామనారాయణరెడ్డి రాపూరు నిరాకరిస్తే శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డిని ఎదుర్కోమనిపంపినా ఆశ్చర్యం లేదంటారు. ఈ ముగ్గురు నాయకుల విషయంలో ఒక్కదెబ్బకు రెండుపిట్టలుకొట్టే విధానంగావుంది తెలుగుదేశం వైఖరి.

—తరువాయి 12 వ పేజీలో

పినాకినీ తీరం

హృదయవిదారకం!

27 తేదీ మైపాడుబీచ్‌కు సముద్ర విహారానికివెళ్ళి వచ్చిన పదిహేడేళ్ళ యువకులు అమాయకంగా దుర్మరణం పాలుకావడం హృదయవిదారకమైన సంఘటన. ఆ దుర్వార్త విన్నవారికే గుండెలు అవిసిపోయాయి; వారు క్షణంపాటు భ్రాంతి చూపులై పోయారు. దూరందూరంగా వుండి విన్నవారికేఅట్లావుంటే ఆ కన్న తల్లిదండ్రులు ఎంత తల్లడిల్లిపోయి వుండాలి! ఆ విషాదఘడియలను వారు ఎట్లాభరించి వుండాలి! గుండెలుకుంచెనే నయనాలు సజలమవుతున్నాయి. వికసించని నాలుగు విలువైన ప్రాణాలను మొగ్గలోనే త్రుంచి తన పొట్టన పెట్టుకున్న సముద్రుడేఆచిన్నపిల్లల మృతదేహాలు చూపినతర్వాత, వారి తల్లిదండ్రులు సన్నిహిత మిత్ర బంధువర్గం గుండెలు బాదుకుంటూ చేసిన శోకనాదాల ప్రతిధ్వనులు విన్నతర్వాత భోరున ఏడ్చివుంటాడు!

మైపాడు సముద్రతీరం శాపగ్రస్తమైనదిగా కనపడుతుంది. బహుశా నెల్లూరు జిల్లాలో అంత చక్కని బీచ్ మరొకటి లేదు. అంతేకాదు; మూడునాలుగు లక్షలజనాభాగల నెల్లూరు పట్టణానికి అందుబాటులోకూడా మరొక బీచ్ లేదు. అటువంటి బీచ్ ఎంతగా అభివృద్ధి చెంది వుండాలి! విహారయాత్రలకు ఎంతగా వుపయోగపడి వుండాలి! సముద్రము-బకింగ్‌హాం కెనాల్ మధ్య ఒక గెస్ట్‌హౌస్ వుంది; ఏ స్థితిలో వుందని మాత్రం అడగకండి! అదేవిధంగా బకింగ్‌హాంకెనాల్‌కు ఇవతల, పూర్వం జిల్లాబోర్డు రహదారిబంగళావున్న చోట రాష్ట్ర పర్యాటకశాఖ అత్యంతరాధునికంగా 'సాగర్‌విల్లా' పేరుతో ఒక గెస్ట్‌హౌస్‌ను నిర్మించింది. ప్రస్తుతం దీని పరిస్థితి ఎట్లావుంది, దేనికి వుపయోగపడుతున్నది అనిమాత్రం ప్రశ్నించకండి! బకింగ్‌హాంకాల్వకు కాలిబాట వంతెన వుంది; కార్లు వగైరాలుకూడా తీరంవరకు పోవడానికి పెద్ద బ్రిడ్జి నిర్మాణపు ప్రతిపాదన వుండింది; దానికి శంకుస్థాపన జరిగినట్లు కూడా జ్ఞాపకం. కాని ఎందువల్లనో పెద్ద వంతెన నిర్మాణం ప్రారంభంకాలేదు; పునాదిరాయి సమాధిరాయిగానే నిల్చిపోయి వుండాలి!

ఇన్ని సౌకర్యాలున్నా ఆ బీచ్ అభివృద్ధి గావింపబడలేదు; వున్నవరకైనా సరైనరీతిలో వుపయోగింపబడటంలేదు. వెన్నెలకాలంలో ఆ బీచ్ ఒక అద్భుతమైన వ్యాహ్యాళి గృహంగా అప్రతిష్ఠ పాలైంది; ఆ అపకీర్తిగ్రహణంగా దాదాపు అటువంటి కార్యకలాపాలకే నిలయాలని అపప్రథ వుంది. మైపాడు బీచ్‌కి సంబంధించి ఇదొక అంశం. మరొక భయంకరమైన అంశం— 1971 లో ఇక్కడ జరిగిన కళారాణి, చంద్రికారాణుల దారుణహత్యలు. ఆ తర్వాతకూడా బీచ్‌లో జాలిపోయినట్లు ఆ పరిసరాల పొదల్లో అనామకులైన ఒకరిద్దరు యువకుల శవాలు బైటపడ్డాయి. కళారాణి చంద్రికారాణి హత్యల సమయంనుండే మైపాడు సముద్రతీరానికి పోవాలంటే భయపడేవారు. ఇప్పుడు ఈ నలుగురు విద్యార్థులు విషాదమరణం పాలయ్యారు. వీటన్నిటినిబట్టి మైపాడు బీచ్ అంటే హాయినిగూర్చే విహారస్థలికాదు, విలువైన ప్రాణాలను బలిగొనే మరుభూమి అనుకోవలసివస్తున్నది. కళారాణి, చంద్రికారాణి హత్యలు కల్గించిన భయోత్పాతం సమసిపోయి, మైపాడు తీరం మరలా విహారులను ఆకర్షిస్తుంటే, ఈనాలుగు దుర్మరణాలతో మళ్ళీ మైపాడు బీచ్ అంటే హడలెత్తిపోతారు. అందువల్లనే అది శాపగ్రస్తమైనదేమో ననడం!

అసలు విద్యార్థులను అటువంటి ప్రదేశాలకు పోనివ్వడంగాని, విహార యాత్రలకు తీసుకపోవడంగాని ఎంతవరకు క్షేమం అనే సంశయం కలుగుతున్నది. 1977 జనవరిలో తెప్పోత్సవరోజు కృష్ణాపట్నం రేవుకు పిక్‌నిక్ పోయిన వి. ఆర్. కళాశాల విద్యార్థినులలో బి.కాం. ఫైనల్ ఇయర్ చదువుతుండిన బి. ఉత్తర (19), ముక్తాబీగం (21) సాగరజలంలో చిక్కుకొని ప్రాణాలు కోల్పోయారు. ముక్తాబీగం శవం కోసమవల్ల గజావద్ద తేలగా, ఉత్తర శవం మూడునాలుగు రోజుల తర్వాత అక్కడకు దక్షిణంగా పదిమైళ్ళదూరంలో అస్థిపంజర రూపంలో దొరికింది. అప్పటి నుండి కృష్ణాపట్నం తీర విహారానికి విద్యార్థులు పోతున్నట్లు వినబడలేదు.

జీవితాలు బుద్బుదమే జాతకాలు కాలం జేబులో సీల్డుకవరులో వున్న రహస్యాలు. ఈ విశ్వసత్యాలు తెలియనివారులేరు. కాని ఆకస్మికమైన దుర్వార్తలకు చలించని వారూ వుండరు. తమ కండ్లెదుట బిడ్డ చనిపోవడంకంటే తల్లిదండ్రులకు వికలమనస్కులనుచేసే సంఘటన మరొకటుం

-తరువాయి 8వ పేజీలో

జమీన్ రైతు

ఇంకా కొనసాగితే....

ఆంధ్ర ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు కేరళలో తిరుగుబాటు కావచ్చునని ప్రకటించారు; 'మ్యూటినీ' అనే పదం వుపయోగించారు కాబట్టి అనుకోకుండా సైనిక తిరుగుబాటనుకోవడం పొరపాటు కాదు. మామూలు పరిస్థితుల్లో ఆయన ఈ అభిప్రాయాన్ని వెలిబుచ్చేరు. 30 తేది ప్రభుత్వపార్టీ - దాని మిత్రపక్షాలు కలసి నిర్వహించిన హింసాత్మక బంద్‌లో రాష్ట్రం గందరగోళస్థితిలో వున్న సమయంలో ఆయన ఈ తిరుగుబాటు ఆలోచనను అందించారు!

ఇదేవిధంగా పరమపవిత్రమైన స్వాతంత్ర్యదినోత్సవం నాడు - ఆగస్టు 15 - రాష్ట్రప్రభుత్వాధిపతిగా రామారావు తుప్పుపట్టిన ఆయుధాలనిచ్చి కేంద్ర ప్రభుత్వం సైనికుల విలువైన ప్రాణాలతో చెలగాటమాడుతున్నదని, వారికుటుంబాలను దిక్కులేనివిగా చేస్తున్నదని వెలిబుచ్చారు తీవ్రస్వరంతో వుపన్యసించారు. ఆయన మాటలలో సైనికులను కేంద్ర ప్రభుత్వంపట్ల ధిక్కారవైఖరి అవలంబించవలసిందిగా పురికొల్పడం ధ్వనిస్తుంది.

పంజాబ్ తగులబడిపోతున్న సమయంలో వుగ్రవాదులచే సైనిక శిబిరంగా, ఆయుధాగారంగా మార్చివేయబడ్డ పవిత్రమైన స్వర్ణదేవాలయంపై సైనికచర్య జరిగినపుడు వాటిని బహిరంగంగా ఖండించి, వుగ్రవాదుల మారణహోమాన్ని, పరోక్షంగా ఖలిస్థాన్ వుద్యమాన్ని సమర్థించారు రామారావు.

సైనికులను రెచ్చగొట్టి తిరుగుబాటు చేయమనడంకంటే, లేదా ప్రజలను ప్రభుత్వంమీద తిరుగుబాటు చేయమనడంకంటే, దేశసమగ్రతకు దేశరక్షణకు భంగంకల్గించే చర్యలను ప్రోత్సహించడంకంటే దేశద్రోహం ఏముంటుంది? అంతకుమించిననేరం ఏముంటుంది? ఒక రాష్ట్రప్రభుత్వాధినేత, జాతీయఫ్రంటు అధ్యక్షుడు బహిరంగంగా ఇటువంటి పితూరీ ప్రసంగాలుచేస్తుంటే కేంద్ర ప్రభుత్వం చూస్తూ వూరుకోవలసిందేనా? రాష్ట్రప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయడానికి ఇంతకంటే తీవ్రమైనకారణాలు కావాలెనా?

సైనికులను తిరుగుబాటు చేయమనడం ఒక్కటేకాదు; రాష్ట్రంలో శాంతిభద్రతలపరిస్థితి పూర్తిగా క్షీణించిపోయింది. పోలీస్ యంత్రాంగం ఒకవిధంగా పాలక పార్టీ స్వంతసైన్యంగా వ్యవహరిస్తుండగా, మరోవిధంగా నిర్వీర్యమై నిస్పృహలో వుంది. కడపలో ఆరవై మంది పోలీసులు మంత్రి వీరారెడ్డిని హతమార్చడానికి తుపాకులు ఎక్కుపెట్టడంకంటే తెలుగుదేశంమీద పోలీస్ వర్గాల్లో గూడుకట్టుకునివున్న ఆసహనానికి వేరేనిదర్శనం అక్కరలేదు. ఒక వ్యక్తి మాట పార్టీబాటగా, ప్రభుత్వ విధానంగా, చట్టంగా శాసనంగా నిరంకుశంగా చెలామణికావడంవల్ల అధికార వుద్యోగవర్గాలలో అసంతృప్తి అసహనం పెచ్చుపెరిగిపోయివుంది. పదవీ ఆశతో నోరుమెదపకుండా మౌనం వహిస్తున్నారుగాని, అభిమానసంఘాలవారిలోతప్ప, పార్టీ వర్గాలవారు పరోక్షంగా తెలుగుదేశాన్ని దాని అధినాయకుడు రామారావును కాంగ్రెస్‌వారికంటే తీవ్రంగా విమర్శిస్తారు, గర్హిస్తారు! అవినీతి బంధుప్రీతి ఆశ్రితపక్షపాతంతో అస్తవ్యస్తంగావుంది రాష్ట్రపాలన. పార్టీయే ప్రభుత్వంగా, ప్రభుత్వమే పార్టీగా మారిపోయి దుస్సహమైన పరిస్థితులు దట్టంగా అలముకొనివున్నాయి. ముఖ్యమంత్రి రామారావుకు రాజకీయంగా ఒక సిద్ధాంతంగాని, అవగాహనగాని, స్థిరమైన విధానంగాని, మాటనిలకడగాని లేదనడానికి ఒక్కనక్సలైట్ సమస్యదాలు నిదర్శనం. రామారావు దుర్వ్యూహానికి మరో తార్కాణం - నక్సలైట్లను ఎదుర్కొనే సాకుతో సాయుధులైన 'తెలుగుసైన్యాన్ని' తయారుచేసికోవడం!

30 తేది బంద్‌లో రాష్ట్ర ప్రభుత్వం రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలమైపోయింది తెలుగుదేశం ప్రభుత్వంలో దాని ప్రత్యర్థులకుగాని, కేంద్రప్రభుత్వ కార్యాలయాలకు, పరిశ్రమలకు, రైళ్ళకు దేనికీ రక్షణలేదు. ఆఖరుకు ప్రొద్దుటూరు దూరదర్శన్ కేంద్రాన్ని కూడా ప్రతిపక్షాలవారు ధ్వంసంచేశారు. రామారావు చేతిలో అధికారం ఇక ఏమాత్రం కొనసాగినా అది విధ్వంసక అరాజకశక్తులకు బలం చేకూర్చడమే అవుతుంది! అది విరగడ కావడమే దేశానికి, రాష్ట్రానికి క్షేమం, శ్రేయస్కరం!

జమీన్ రైతు

1-9-1989

20 పేజీలు ఆణా

వెంకటగిరి జమీందారుపై ఘోరాలు
పెరిమిడిగ్రామం ముట్టడి - పోలీసుల సద్దతు

గత 19 తేది తెల్లవారేటప్పటికి రాజాగారి రెండు బస్సుల్లో సిపాయీలు తహశీల్దారు అడవినౌకర్లు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర, డిప్టీ తహశీల్దారు గుమాస్తా, పోలీసు జవానులు, సబిన్స్‌పెక్టరు ఈ తుక్కడి అంతా వచ్చి గ్రామం మీద బడ్డది. చెప్పకుండానే యిండ్లలో జొరబడి ఆస్తుల పేర్కొంటూ దారు. పలికితే తుపాకితో కాల్చివేస్తామన్నారు. పోయిన సంవత్సరం పంట ఎండిపోయి రైతులకు కూడలేక పశువులకు మేతలేక యీ సంవత్సరం పెట్టిన పైర్లు కూడా మళ్ళీయెండిపోతూ వరపతి పట్టకుండా యేడుస్తుంటే యీ దినాల్లో యిండ్లలో జొరబడి యిలా జప్తుచేస్తే మేమేంచి చేసేదని మొత్తుకుంటే పలికితే అరెస్టుచేస్తామని బెదిరించి హడలగొట్టినారు. అవుల వీరాస్వామిరెడ్డి, గ్రామమునసబు, పుల్లారు రామసరెడ్డి, వడ్డిగా 6, 8 ఇండ్లు జప్తుచేసినారు.

మరుదినం యీ గ్రామము జరాబొల్లావారిపాళెంలో గోపాల అదివప్ప చెప్పల్లో ఆయుధాలు బలవంతంగా తీసుకొని జప్తి చేసినారు.

జప్తిచేస్తే వర్గాలనివ్వమంటే ఇవ్వలేము; సబిన్స్‌పెక్టరు గూడ బుచ్చి గ్రామాలకు నెట్లా రాసియివ్వగలడని సద్దతుగానే మాట్లాడినారు. నిస్సహాయులగు రైతులను యీ దుర్గతినుండి నాయకులు ఎట్లా రక్షిస్తారో తెలియదు.

—ఎన్. వీరరామయ్య
జ. రై. సం. అధ్యక్షుడు; పొలయూరు ఫిర్కా

50 ఏళ్ల క్రితం ఈ వారం

అమానుషం

బోసుగారు ఆంధ్రరాష్ట్రంలో సంచరించునపుడు ఏ ఎన్నిక కాంగ్రెసు సభ్యుడునూ బోసుకు స్వాగతమివ్వకూడదనియు, వారికిచ్చు స్వాగతాల్లో పాల్గొనకూడదనియు నిషేధపుటుత్తర్వు రాష్ట్ర కార్యదర్శి ప్రకటించడం వలన కాంగ్రెస్ విభేదాలు మరింత క్లిష్టమౌతున్నాయి. రాజకీయాల్లో తీవ్ర భేదాభిప్రాయాలుండుగాక; సన్మానంకూడ యివ్వ గౌరవించకూడదనడం విపరీతం. బోసుపై అభిమానం కలవారిని శిక్షిస్తామని కట్టడి గురిచేయుటకు యీ వుత్తర్వులు ఉద్దేశింపబడినట్లు స్పష్టమగుచున్నది. ఈ వుత్తర్వువల్ల నిరసనగా తెలుగులు అనేకులు రాజీనామాలు పంపుతున్నారని తెలుస్తున్నది. అంతర్జాతీయ విషమ పరిస్థితుల గమనించి దేశములోని అన్నిపార్టీలవారూ సంయుక్త ప్రతిఘటన తెలుపుటకు బదులు కాంగ్రెస్‌వారిలోనే పుభేదాలు ఎక్కువగుచుండుట చింతనీయమగు విషయం. కాబట్టి రాష్ట్ర కాంగ్రెస్ వారు పునరాలోచించి ఉత్తర్వును ఉపసంహరించుకొనుట ఎంతయు ఆవసరము.

(ఈ విషయంపై జమీన్ రైతు సంపాదకుడు శ్రీ నెల్లూరు వెంకట్రామానాయుడుగారుకూడా రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శికి, జిల్లాకాంగ్రెస్ సభ్యత్వానికి రాజీనామాచేశారు. ఆ వార్తకూడా ఈ సంచికలోనేవుంది).

నెల్లూరు ముచ్చట్లు

సుభాస్‌బోసుగారు నెల్లూరు వచ్చినపుడు సన్మానించుటకు ఒక ఉపసంఘం ఏర్పడ్డది. కాంగ్రేసువారు సన్మానించవద్దన్నందువల్ల సన్మానం గ్రాండుగా జరిగేట్లుంది. బంతినేలకు కొడితే పైకి ఎగుస్తుందని తెలిసికూడా ప్రజాశక్తితో ఎందుకు చెల్గాటం.

విజ్ఞత వుంటే విశ్వామిత్ర మానివేయాలి!

విశ్వామిత్ర చిత్ర నిర్మాణాన్ని నిలిపివేయడానికి హైకోర్టు తిరస్కరించడంతో ఎన్టీరామారావు, తెలుగుదేశం నాయకులు సంబరపడుతున్నట్లున్నారు. అయితే హైకోర్టు తీర్పు పాఠం చదివితే ముఖ్యమంత్రి పదవిలోవు దేవ్యక్తి వ్యాపారాలకు దూరంగా వుండాలనే న్యాయమూర్తులు భావించినట్లు అర్థమౌతున్నది. రాజ్యాంగపరంగా ముఖ్యమంత్రిని నిరోధించేందుకు న్యాయస్థానాలకు అధికారం లేదనిమాత్రమే హైకోర్టు అభిప్రాయపడింది. రాజకీయాలలో సచ్ఛీలతను పాటించవలసిన అవసరాన్ని ఎన్టీరామారావు విజ్ఞతకు వదిలిపెడుతున్నామని న్యాయమూర్తులు అన్నారు. పదవిలోవుండి వ్యాపారాలు పూనుకుంటే అధికార దుర్వినియోగంజరిగే ప్రమాదం వుందనికూడా వ్యాఖ్యానించారు.

ఈ తీర్పువల్ల ముఖ్యమంత్రికి తన సినిమా నిర్మాణం నిలిపివేయవలసిన అవసరం న్యాయపరంగా ఏర్పడలేదు కాని, ఆదేతీర్పును నైతికదృష్టితోచూస్తే ఆయన సినిమాను మానివేయవలసి వస్తుంది. ఎన్టీ ఆర్ ఎన్ని అబద్ధాలుచెప్పినా 'విశ్వామిత్ర' కేవలం వ్యాపారమేనన్న విషయం అర్థమైపోతున్నది. పాటల క్యాసెట్ల ద్వారానే ఆయనకు 40 లక్షల లాభం వచ్చిందని; రాష్ట్రంలో ఒక్కొక్క జిల్లాకు

జనవాణి

సినిమా హక్కులను 30 లక్షల రూపాయలకు అమ్ముతున్నారని; హిందీ రాష్ట్రాలలో ఒక్కొక్క ప్రాంతానికి కోటిరూపాయలధర పలుకుతున్నదని వార్తలు వస్తున్నాయి. ఈ చిత్రంద్వారా ఆయనకు అరమపక్షం 35 కోట్ల రూపాయల ఆర్జన లభిస్తుందని అంచనా. ఇదంతా వ్యాపారంకాక మరేమిటి? అధికారంలో వున్నవ్యక్తి కాబట్టి కాని, లేకుంటే జిల్లాకు 30 లక్షల ధర ఏ సినిమాకైనా పలుకుతుందా? కొనేవారికి అందులో సగమైనా తిరిగివస్తుందా?

ఎన్టీరామారావుకు విజ్ఞతవుంటే, తీర్పును నైతిక దృష్టితో పరికించి వెంటనే నిర్మాణం మానివేయడం సముచితం.

నెల్లూరు —ఆర్. ఎస్. శర్మ.

కేంద్రశాఖ సభలో ప్రధానిపై విమర్శలు

ఆగస్టు 15 తేది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కేంద్ర సమాచారశాఖ ఆధ్వర్యంలోని ఫీల్డ్ పబ్లిసిటీ విభాగం ఏర్పాటు చేసిన సభలో వక్తలు ప్రధానమంత్రి శ్రీ రాజీవ గాంధీని విమర్శిస్తూ మాట్లాడడం ఆశ్చర్యం గొల్పింది. జీవితమంతా కాంగ్రెస్ వ్యతిరేక రాజకీయాలు నడిపిన శ్రీ తెన్నేటి వరసింహాన్ని ఈ సభకు ముఖ్య అతిథిగాపిలవడం విచిత్రంగా కన్పించింది. సహజంగానే ఆయన ఇక్కడా రాజీవ్‌గాంధీని తిట్టాడు. కేంద్ర ప్రభుత్వం ఖర్చుతో నిర్వహించే సభలో, కేంద్రాన్ని

—కొరవ 12వ పేజీలో

నెల్లూరునటుల ప్రతిభకుపులకించి గాంధీమౌనవ్రతంవిడిచిపెట్టారు!

1907 నుండి 1910 వరకు గల కాలములో కావలసురుపేట నుండి పిఠాపురం నాటక సమాజమొకటి బయలుదేరి కొన్ని నాటకములను ప్రదర్శించుచుండెను. వీరి నాటకములలో విచిత్రవిజయము గొప్ప పేరొందెను. దక్ష యజ్ఞ ధ్వంసము, పౌర్వతీ పరిణయ విషయములే ఆ నాటక కథా వస్తువు. రసవత్తరమైన కవన సంవిధానములతోపాటు కూర్చబడియుండెను. శ్రీ కృష్ణ మాడుపేరుమీద ఎక్కువసార్లుగా వచ్చి పౌర్వతీ పోషించి ప్రసిద్ధి పొందుటను ఈ సమాజమువారు మిక్కిలి రసవత్తరముగా ప్రదర్శించెదారు. వరమమ్మ అను ఆమె ఈ ఏదు కను చెప్పుటలో గొప్ప కీర్తిని పొందియుండెను. ఈ యూరిలో ఈ నాటకము దాదాపు 160 మార్లకుపైగా ప్రదర్శనములు కొనసాగెను.

ఈ కాలమునందే వర్ధమానసమాజము, కావలిరి సమాజము, లిటరరీక్లబ్ అను సమాజములు నెల్లూరిలో వుండెడివి.

వర్ధమానసమాజమువారు బళ్ళారి ధర్మవరంవారి నాటకములు కొన్నిటిని; కావలిరి వారు విలాసమునునాటకములను; లిటరరీ క్లబ్‌వారు బళిదెపల్లి వారి "బుద్ధిమతీ విలాసము", బళ్ళారి వారి "విప్రనారాయణ", వడ్డాదివారి "వేణీసంహారము" లను ప్రదర్శించెదారు.

1925 నుండి ఈ లిటరరీక్లబ్ వారు

> ## నెల్లూరు ప్రాంత నాటకాల స్వర్ణయుగం (1900—1950)
>
> ▲
>
> 'నేలనూతల'

షేక్స్పియర్ నాటకములు, షెరిడాన్ నాటకములు మున్నగు ఇంగ్లీషు నాటకములను ప్రదర్శించెడివారు. (వీని వివరములు ఆ పిమ్మట జరిగిన తే 24-3-89 ది సంచికలో నున్నవి) సుప్రసిద్ధ విచిత్ర వేషధారి, వస్ డాక్టర్ శ్రీ వి. చంద్రశేఖరంగారు ఈ క్లబ్ నుండి వచ్చిన ఆణిముత్యములలో నొకరు.

1909 లో అనాటి ఎ. బి. ఎం. కాలేజి హైస్కూలు (నేటి ఆనాటి సి. ఎ. ఎం. హైస్కూలు) కళ గవర్నరు విచ్చేసిన సందర్భమున లిటరరీ క్లబ్ వారు "బుద్ధిమతీ విలాసము"ను ప్రదర్శించిరి. అందు ఆ స్కూలునందే టైటరుగా నుండిన శ్రీ గాదేపల్లి శేషయ్యగారు మోహిని, శ్రీ నేమూతల రామకృష్ణయ్య మహిమయోగుడు (సిరియోగుడు) గాను నటించి ప్రశంస లందుకొనిరి. 1910 లో ఈ క్లబ్ సమాజము వారే "వేణీసంహారము" ను ప్రదర్శింపగా అందు రామకృష్ణయ్య అశ్వత్థామ పాత్రను పోషించి పేరొందెను. శ్రీయుతుల గాదేపల్లి శేషయ్య, ఉడాలి సీతారామయ్య, కొంగ్రాజు రామకృష్ణయ్య, రాళ్ళపల్లి నరసింహం, నేమూతల రామకృష్ణయ్యలు ఆ సభ సభ్యులు. అప్పటికి నెల్లూరిలో టౌనుహాలు లేదు. వి. ఆర్. కాలేజీ మైదానము, సుబేదారుపేట, రాయాజీ గారి ఆంజనేయస్వామి ఆలయ మైదానములలో పందిళ్ళువేసి, స్టేజీకట్టుకొని ప్రదర్శించెడివారు.

-కొరవ 8వ పేజీలో

సణుగుడు

కొత్త కాంగ్రెసీయులు కొంతకాలం ఓపికపట్టలేరా?

పబ్లిక్ రిలేషన్స్ పరీక్ష ఫెయిలైన పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్!

ఎప్పుడో రాజీవలోయే ఎన్నికల కుంపటి, రాజకీయవాదులలో ఇప్పటి సెగను రగిలిస్తున్నది అన్ని పార్టీలనాయకులూ టిక్కెట్లకోసం వెంపర్లాడి పోతున్నారు! అగ్రనాయకుల ప్రీతికర్థం చేయాల్సినవన్నీ చేస్తున్నారు; దబ్బు ఖర్చులు పెట్టుకుంటున్నారు; సిఫార్సులు చేయించుకుంటున్నారు; పదికాలం ఎదుట బలప్రదర్శనలు చేస్తున్నారు; పదిమందిని కూడేసి తమపేరు చెప్పించుకొంటున్నారు; ఇంకొక పదిమందిని జతచేసి తమ ప్రత్యర్థులకు ఇవ్వవద్దని ప్రాధేయపడుతున్నారు. కాంగ్రెస్, తెలుగుదేశాలలో ఈ సందడి మరీ జాస్తిగావుంది. కాంగ్రెస్‌లోఅయితే అపారవారికంటే, కొత్తగా చేరినవారు మరీ పూనకమెత్తిపోతున్నారు. పాతవారు ఒక సీటడుగుతుంటే, కొత్తవారు పదకొండు సీట్లకూ కోట్లువేస్తున్నారు.

నల్లపరెడ్డి శీనయ్య సంగతే చూడండి. ఆయన కాంగ్రెస్‌లో ప్రవేశించి ఇంకా "నాలుసంవత్సరిక"మైనా కాలేదు జిల్లాలోతాను తప్ప మరొక కాంగ్రెస్ నాయకుడు లేనట్లు పదకొండు సీట్లకు, మూడు పార్లమెంట్ స్థానాలకూ తనవారిని పెట్టాలని పంతం పడుతున్నారు. మొన్నటిదాకా తెలుగుదేశంలో సకల అధికార వైభోగాలూ అనుభవించి, కాంగ్రెస్‌వారిని రాచి రంపాన పెట్టి; కాంగ్రెస్‌లో చేరీచేరగానే పెద్ద సీటు తనకువేయాలనడం ఏమిన్యాయం చెప్పండి!

శ్రీనివాసులురెడ్డిగారు తనకు 'త్యాగశీలి'

> ### డోలేంద్ర

అనే పదాన్ని నామనామస్మరణలా జపిస్తుంటారు. ఆయనకు నిజంగా 'త్యాగం' మీద అంత మక్కువవుంటే ఈసారి ఎన్నికలలో 'పోటీని త్యాగం' చేయడం ధర్మం. ఆరాధాలకు విఘ్నంకల్గితే శాస్త్రంలో ప్రాయశ్చిత్తం వుంటుంది; రాజకీయాంలో పార్టీ మార్చిదీనూనా ఆరాధాలకు అపచారం చేయడమే. ఒకసారి పార్టీ మారిన వారు కనీసం ఆరేళ్ళపాటు ఎన్నికలకు, పదవులకు దూరంగా వుండాలన్న ప్రాయశ్చిత్తాన్ని ఎవరైనా ప్రవేశపెడితే బాగుండునేమో నన్పిస్తోంది.

—కొరవ 8వ పేజీలో

మురుగుకాల్వలుగా మారుతున్న పంటకాలువలు

టౌను మధ్యలోనుంచినడిచే పంట కాలువలు మురుగు కాలువలుగా మారిపోతున్నాయి. అవి మారకతప్పయనడంకంటే మునిసిపాలిటియే వాటిని ఆవిధంగా మారుస్తున్నదనడం సమంజసం. పెన్నా అనకట్ట నుంచి మొదలయ్యే జాఫర్‌సాహెబ్, సర్వేపల్లి కాలువలుకంటే; నెల్లూరు చెరువునుంచి నడిచే చిన్నచిన్నకాలువలే పెద్దఇబ్బంది. ఇవి బక్కుమధ్యనుంచి పోతున్నాయి. పైగా వాటి ఇరు ప్రక్కలా అసంఖ్యాకమైన గుడిసెలు వెలిసివున్నాయి. ఇళ్ళలో నుంచి వచ్చే మురుగునీళ్ళన్నీ ఈ కాలువలకే వదిలి పెడుతున్నారు. కొన్ని సైజు కాలువలు పరోక్షంగా పోయి, పార్లిపోయి ఈ పంట కాలువలలోకి ముడుగుతూ చేరుతున్నది. చెరువునుంచి వచ్చేనీళ్ళలో వేగం,

> ## సింహపురి సమస్యలు

పరవడి వుండదు. అందువల్ల కాలువలో చేరిన మురికి అలా అల్లే వుండిపోతున్నది భయంకరమైన దుర్వాసన. ఒక్కోసారి భరించలేదారం అర్థం ఏది, సిటీలు రోడ్లలో పొర్లుతుంటాయి ఆవిధంగా నేరుగ నివ్వకుండా చేస్తుంటాయి దోమలకి ఇవి సురక్షిత ప్రసూతికేంద్రాలు. ఎన్నివేల కోట్ల దోమలో ఇక్కడ ఉత్పత్తయి టౌనుమీదపడి, వీరవిహారం చేస్తుంటాయి. పొగతోటలో ఒక కాలువపోతున్నది. ట్రంకురోడ్డుకు పడమరగా. కాలువకన్నా కుండా స్లాబులువేసి, ఆక్రమించేశారు. కాలువలో పడిన చెత్తను కూడ ఉండేసేసినదు కూడాలేదు. ట్రంకురోడ్డుకు తూర్పుగా రైలుకట్టవరకు కాలువకు ఇరుపక్కలా గుడిసెలే!

ఎప్పుడో ఎవరో ఒక కాంట్రాక్టరును ప్రతికాయవదానికి మురికి తొలగించేపని ఇస్తుంటారు. ఈ ఆక్రమణలు గుడిసెల మధ్య కాలువ పూడికతీయడం అసాధ్యం. దీనివల్ల పొగతోటలో ఇళ్ళున్న వారు పడుతున్నబాధ అంతింతకాదు. తేలికి ఈ బాపులు తీస్తే దోమలు మిరకలిదించులుగా లోపలకు దూసుతాయి; కంపు ముక్కులు పగలగొట్టేస్తుంది.

హరనాథపురం ఎదురుగా, కృష్ణాపట్నం రోడ్డు పక్కగా నడిచే కాలువలోకి ఎక్కడినుంచో మునిసిపల్ డ్రైనేజీ నీళ్ళు కలుస్తున్నాయి. ఎండాకాలం ఆయితే, ఆ రోడ్డున నడిచేవారుకూడా ముక్కు మూసుకోవలసివస్తున్నది. టౌనులో ఇటువంటి కాలువలు అసంఖ్యాకం.

అన్నరెడ్డిపాలెం రెడ్డిపాలెం దగ్గర వున్నప్పుడు, నగర అభివృద్ధికి పేరుతో ఈ కాలువలను సుస్థిరంగించడానికి ప్రయత్నించారు. రెండుగట్లమీద సిమెంట్ గోడలుకట్టి, వాననీళ్ళు, కోట్లాదిమట్టి కాలువలను పూడ్చి వేయకుండా జాగ్రత్త చేయాలని అప్పుడు సంకల్పించారు. రామమూర్తినగర్, పొగతోటవంటిచోట్ల కొంతదూరం గోడలు కట్టారుకూడా! అయితే, అవరాధం అవని కొనసాగించదలచాలేదు. నగరం సిమెంట్ గోడలు, నగరం మట్టిఒట్లు కావడంలోని

-కొరవ 10వ పేజీలో

రాజవంశాల పేర్లతో ఏర్పడినఊర్లు

మాల అనే సంస్కృత పదమునకు వరుస అనే అర్థం వుంది.

పూలమాల — పూలవరుస

ధాతుమాల — క్రియల వరుస

కావ్యమాల — కావ్యముల వరుస

అక్షమాల — జపమాల

హిందూ మహాసముద్రంలో మాలదీవులున్నవి (మాల్‌దీవులు Maldives) ఇచ్చట ద్వీపాల వరుస అంటే సముదాయములు మాలదీవులైనవి.

గ్రామనామాల్లో 'మాల' అంత్యప్రత్యయముగల గ్రామాలు, గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి తాలూకాల్లో వున్నవి చిత్తూరు జిల్లాలోకూడా అక్కడక్కడా వున్నవి.

చిత్తూరుజిల్లా సోమల మండలంలో మేడిమాల అనే గ్రామం; పేర్ యిల్లై గ్రామం (మాటలులేని పూరు) వుంది. అచ్చట అత్తిచెట్లు ఎక్కువట.

గ్రామనామాల్లో మాల అంత్యప్రాసము యిండ్ల సముదాయము అను అర్థం ఇస్తుంది; నేటి వుడ్‌కాంప్లెక్స్, సిటీ కాంప్లెక్స్ మాదిరి.

మనజిల్లాలో పల్లమాల: ఇది గూడూరు తాలూకాలోవుంది.

రాజవంశాలపేర్లతో కొన్ని పూర్లు ఏర్పడ్డాయి. దక్షిణాపథాన్ని పరిపాలించిన ప్రముఖ రాజవంశాలలో పల్లవులొక

> ### ఊరు-పేరు
>
> వావింటపర్తి కృష్ణరావు

కటి. రెండవది చోళులగాను. పల్లవుల కాలము 3 నుండి 9 వ శతాబ్దము వరకు. మనజిల్లాలోని పల్లప్రోలు (కోవూరు తాలూకా), ఉదయగిరి తాలూకాలోని పల్లిపోలు, మద్రాసు నగరంలోచేరిన పల్లవరం పీరిపాలనను సూచిస్తున్నాయి.

పల్లమాలగ్రామం యిట్టిదే. దీనిని ఇంగ్లీషులో పల్లవ కాంప్లెక్స్ అనవచ్చు





ఎడమవైపు: ఆర్. ఎల్. రెడ్డి భవన ప్రవేశోత్సవ సభలో డాక్టర్ గోపాలరెడ్డిగారిని మాలాలంకృతం చేస్తున్న టవున్‌హాలు ట్రస్ట్ కమిటీసభ్యులు కాటంరెడ్డి సుబ్బారెడ్డి, తూపిలి సుందరరామిరెడ్డి. కుడివైపు—'కాళిదాస కవితావైభవం' గ్రంథకర్త పిసుపాటి విశ్వేశ్వర శాస్త్రిగారిని సన్మానిస్తున్న డాక్టర్ గోపాలరెడ్డి.

పోతన జయంతి సభలో మల్లాది చంద్రశేఖరశాస్త్రిని సన్మానిస్తున్న డాక్టర్ గోపాలరెడ్డి. చిత్రంలో ఉన్నవారు జయంతి నిర్వాహకులు పంగాన్నుల జానకిరామయ్య, ఎడమవైపు మొదటివ్యక్తి వర్ధమానసమాజం కార్యదర్శి అగస్త్యరెడ్డి వెంకురెడ్డి

టౌన్‌హాల్ 'గరుడి'కి రెండవ రెక్క!

టవున్‌హాలు ప్రాంగణంలో ముందు వైపు ఉత్తరంగావున్న రేబాల పట్టాభిరామి రెడ్డి పఠనాలయానికి సమాంతరంగా సరిగ్గా దక్షిణపు దిశన స్వర్గీయ ఆర్. ఎల్. రెడ్డి పేరుతో నిర్మింపబడిన భవనానికి 17 తేదీ సాయంత్రం డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ప్రవేశోత్సవం జరిపారు. ఈ సందర్భంలోనే ఎనభై ఆరేళ్ళ కవి పండితుడు శ్రీ పిసుపాటి విశ్వేశ్వరశాస్త్రి గారు అనువదించిన కాళిదాసు సప్తకావ్య సమస్తం "కాళిదాస కవితా వైభవం" నాలుగు సంపుటాలను శ్రీ గోపాలరెడ్డి ఆవిష్కరించారు.

సభకు వర్ధమానసమాజం అధ్యక్షుడు శ్రీ ఎం. సుందరరామి అగ్రాసనాధిపత్యం వహించారు. టవున్‌హాలు కమిటీ సభ్యులు కాటంరెడ్డి సుబ్బారెడ్డి తూపిలి సుందర రామిరెడ్డిగారలు గోపాలరెడ్డిగారిని మాలాలంకృతులను చేశారు. ఆహూతులపై శ్రీ గోనుగుంట వెంకటసుబ్బయ్య పన్నీరు

సభలు సమావేశాలు

చిలికించి పూమాల అందివ్వగా, శ్రీ అగస్త్య రెడ్డి స్వాగత వచనాలు పలికారు.

గోపాలరెడ్డిగారు తన ప్రసంగంలో టవున్‌హాలు చరిత్రను సింహావలోకనం గావించారు. నెల్లూరు అందాన్ని టవున్‌హాలు ఇనుమడింప జేస్తుందని, రాష్ట్రంలో మరెక్కడా ఇంతటి గంభీరమైన పుర మందిరం లేదని గోపాలరెడ్డి అన్నారు. రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు 1917 లో టవున్‌హాలును నిర్మించగా, స్వర్గీయ రేబాల పట్టాభిరామరెడ్డి పేరుతో 1950 లో పఠనాలయం నిర్మించబడిందని, అది టవున్‌హాలుకు ఒక రెక్క వంటిదని; ఇప్పుడు ఆర్ ఎల్. రెడ్డిగారి స్మృతి చిహ్నంగా దానికెదురుగా రెండోవైపు నిర్మించబడిన ఈ భవనంతో టవున్‌హాలు అనే గరుత్మంతుడికి రెండవ రెక్క కూడా సమకూడి పరిపూర్ణత కల్గించని గోపాలరెడ్డిగారు ప్రశంసించారు. టవున్‌హాలు ట్రస్టు కమిటీని



గుండెగల కవి పోతన

"పోతన పేరు తలపునకువస్తేనే ఆర్ద్రత పొంగులువారుతుంది. ఆయన గుండెగల మహాకవి. రససృష్టికర్త." అంటూ 28 తేదీ పోగ్రెసివ్ యూనియన్ ఆధ్వర్యంలో టవున్‌హాలులో జరిగిన పోతనజయంతి సభలో 'హరాజీ పార్వతీపు' శ్రీ మల్లాది చంద్రశేఖరశాస్త్రి పోతనను కీర్తించారు.

భాగవతం అనేపదాన్ని శ్రీ చంద్రశేఖరశాస్త్రి రమ్యంగా నిర్వచించారు: భా- భక్తి; గ- జ్ఞానము; వ- వైరాగ్యము; త- తత్వము; ము- ముక్తి, అంటే భక్తి జ్ఞాన వైరాగ్య తత్వాలను ప్రసాదించే పుణ్యగ్రంథం భాగవతమని శాస్త్రిగారిభావం. సంస్కృత భాగవతంలోని కొన్నిఘట్టాలను పోతన భాగవతంలోని కొన్ని ఘట్టాలతో పోల్చి పోతనమహాకవి తెలుగుసేతలో ఔన్నత్యం దనాన్ని విశదీకరించారు చంద్రశేఖర శాస్త్రి శాస్త్రిగారి ఉపన్యాసం రెండు గంటలసేపు అనర్గళంగా రసస్ఫోరకంగా సాగి శ్రోతలను మంత్రముగ్ధులనుచేసింది.

పోతన జయంతి పురయకర్త ఆడిటర్ శ్రీ పంగాన్నుల జానకిరామయ్యగారి పక్షంగా డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు శ్రీ చంద్రశేఖరశాస్త్రిని సన్మానించారు. స్వాగత వందనసమర్పణ కార్యక్రమాన్ని శ్రీ అగస్త్యరెడ్డి వెంకురెడ్డి యథావిధిగా నిర్వర్తించారు.

ఆంధ్ర కేసరిని అందరూమరిచారు!

ఆగస్టు 28 తేదీ, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశంపంతులు జయంతి; కాని ఆ సంగతి ఎవ్వరికీ గుర్తులేదు. నెల్లూరువారికి అసలే జ్ఞాపకంరాలేదు. మద్రాసు బస్టాండు దగ్గర, పాడుపడిపోయిన పార్కులో, నిశాచరుల వ్యసనాలకు సాక్షిగా, చేవలాపేసు కంపుపీలుస్తూ దిక్కు దిక్కుమంటూ నిలబడివున్న ప్రకాశం విగ్రహానికి ఆ ఒక్కరోజైనా దుమ్ము దులుపుదామని ఎవ్వరూఅనుకోలేదు.

ఆంధ్ర రాష్ట్రానికి ఆయన తొలి ముఖ్యమంత్రి; బ్రిటిషు తుపాకులకు గుండెనుఎదురునిల్పిన ఆంధ్ర సింహం; లక్షలాది ఆర్జనను త్యజించి దేశంకోసం సంపదను ధారపోసి కన్నబిడ్డలకు అప్పులు మిగిల్చి పోయిన నిరుపమ త్యాగధనుడు. ఆ మహనీయుడికి ఒక్క పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించేందుకుకూడా నెల్లూరులో గతిలేదా? కాంగ్రెసువారులకు సిగ్గుచేటుకాదా ఇది?

ఆధ్యక్షించిన వలుగురిలో- పాయుదారి రావు బహదూర్ లక్ష్మీనరసారెడ్డి, ఆయన తమ్ముడు సుందరరామిరెడ్డి. రేబాల

-కాలవ 13 పేజీలో

రాపూరు మండలంలో టీచర్ల బదలీలకు రేట్లు?

జీవనధార పథకం క్రింద రాపూరు మండలానికి కేటాయింపబడిన గోధుమలు మాయమైపోయాయని విశ్వసనీయంగా తెలుస్తున్నది! ఒక నెల్లూరు వ్యాపారస్తుడు 85 వేల రూపాయలకు వీటిని కొని, తరలించేశాడని చెప్తున్నారు. గోల్మాల్ వ్యవహారంలో మండలాధ్యక్షుడి ప్రమేయం వుందని వదంతి.

టీచర్ల బదిలీలలోకూడా పెద్ద ఎత్తున అవినీతి జరుగుతున్నదట. స్వగ్రామం, బస్ సౌకర్యం వుండే గ్రామం, కాలినడకన తప్ప పోలేని గ్రామం అని మూడు వర్గాలుగా విభజించి, దేనికితగిన రేటు దానికి పెట్టి ట్రాన్స్‌ఫర్ ఆర్డర్లు విక్రయిస్తున్నారట.

దిడిజగారూ - మీరొకసారి రాపూరుకు పోయి విచారించరాదేమి.

కోట టెలిఫోన్లు

కోట టెలిఫోన్ ఎక్స్ఛేంజిలోని పంద లైన్ల బోర్డును మార్చకపోవడంవల్ల కొత్తగా టెలిఫోన్ కనెక్షన్ కావాలనుకునేవారు నిరాశపడవలసివస్తున్నది కోటగ్రామంలో ఇప్పుడు మున్సిఫ్ కోర్టు, ఫైర్ స్టేషన్ ఆస్పత్రి, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు ప్రారంభించారు. అయితే వీటిలో వేటికీ టెలిఫోన్లులేవు. బోర్డు ఖాళీలేదుకాబట్టి ఇవ్వలేమని చెప్తున్నారు అధికారులు. జిల్లా

జిల్లావార్తలు

నాయకులు పూనుకొని కోట ఎక్స్ఛేంజి విస్తరింపచేసో, లేక విద్యానగర్, కొ... పాళెంలో కొత్తఎక్స్ఛేంజిని నెంకొల్పడమో చేయాలని కోట మండలం భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షుడు శ్రీ పెద్ది గోపాలరెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు.

వీరంపల్లెలో ఏడు పశువులు దొరికాయి

మనుబోలుమండలం వీరంపల్లె గ్రామంలో 16 రోజులక్రితం రెండుకోడెదూడలు, ఒ...

-కాలవ 7వ పేజీలో

సంతాపం

★

మా మార్గదర్శి

శ్రీ చదలవాడ కృష్ణమూర్తిగారి కుమారుడు

శ్రీనివాసతేజను

అకాల మృత్యువు కబళించినందుకు చింతిస్తూ.

శోకతప్తులైన కృష్ణమూర్తిగారి దంపతులకు

మనోధైర్యాన్ని ప్రసాదించవలసిందిగా

భగవంతుని ప్రార్థిస్తున్నాము.

-రేతిరెడ్డి జగదీష్‌రెడ్డి

నెల్లూరు గుబ్బాళ్ళి

విమర్శకుడు

జమీన్ రైతుపై దాడి— పోలీసు నిస్సహాయత

30 తేది బంద్ సమయంలో ఒక రౌడీ మూక జమీన్‌రైతు కార్యాలయంపై దాడి చేసింది. ఉదయం 9 గంటల ప్రాంతంలో జనై మున్నంయమంది గుంపుగావచ్చారు. అప్పటికి ఆఫీసు తలుపుకూడా తెరవ లేదు. వచ్చీరాగానే ప్రెస్సు నేమున్న పాదు పడిపోయిన బిల్డింగు పెద్దపెద్ద రాళ్ళు రువ్వారు, తలుపులపై విసిరారు. వరం డాలో పెట్టివుంచిన ఒక సైకిల్ విర గ్గొట్టారు. ఆయు రాంక్షస్ ఫ్యాన్సు పని చెప్పకున్నారు పేరు.

ఈ సంఘటనపై పోలీసుకు ఫోనులో ఫిర్యాదుచేస్తే తగిన సమాధానం రాలేదు. ఫోను చేసేవరికి ఎస్ ఐ గారు వచ్చారు; ఆయన్ను ఆఫీసు తెరవడానికి రక్షణ కల్పించమని అడిగితే సి ఐ ని అడగ మన్నారు; సి ఐ గారిని స్వయంగా కలిసి చెప్తే— ఇంకరోజు ఆఫీసు తెరవవ ద్దెందుకు, "మా పరిస్థితి అర్థం చేసు కోండి" అన్నారాయన; డి ఎస్ పి గారికి విజ్ఞప్తి చేస్తే— మైక్రెల్ పార్టీకి చెప్పడం తప్ప, తానేమీ చేయలేనన్నారు. అడిషనల్ ఎస్ పి కి ఫిర్యాదు చేద్దామని ప్రయత్నిస్తే ఆయన ఫోను తీసుకోవడానికే నిరాక రించారు. ఆయన కార్యాలయం సిబ్బందితో పెద్దగా తగవులాడితే— అప్పుడు సి ఐ గారు వచ్చి లాంఛనంగా పలకరించివెళ్లారు.

ఒక పత్రిక కార్యాలయంపై దాడి జరి గితే; ఎందుకు జరిగింది, ఎవరు చేసివుంటా రన్న విషయం విచారించడానికికూడా గతి లేకుండే ఈ రాష్ట్రంలో ఎవరికి భద్రత వుంటుంది చెప్పండి?

రాజకీయవాదులేనయం. జమీన్‌రైతుపై దాడివార్తను రేడియోలోవిని పి సి సి అధ్య క్షుడు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి హైదరాబాదు నుంచి ఆందోళన వ్యక్తపరిచారు. మునిసి పల్ చేర్మన్ శ్రీ టి. రమేష్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీ కె. వి. సుబ్బారెడ్డి, ఆనం వివేకానంద రెడ్డి, పసల పెంచలయ్య తదితర నాయ కులు పరామర్శించారు; జిల్లా కాంగ్రెస్ కమిటీ ఒకనిరసన తీర్మానంకూడా చేసింది. పండలాదిపాఠకులు ఫోన్లద్వారా,జాబులలో ఆందోళన వ్యక్తంచేశారు.

జమీన్‌రైతుపట్ల ఆదిమానవం ప్రద ర్శించిన వారందరికీ మా ధన్యవాదాలు.

బంద్

తెలుగుదేశం, దాని మిత్రపక్షాలు 30 తేది నిర్వహించిన బంద్ నెల్లూరులో ప్రశాంతంగా జరిగిపోయింది. మూడు పార్టీల కలయికతో పోటాపోటీలుగా బంద్ జరిపించారు. వేగా నారసింహారెడ్డి, యల్లసిరి శ్రీనివాసులురెడ్డి, దినేశులు, వివేకానందరెడ్డి, టి. రమేష్‌రెడ్డ్యాదులు దగ్గ రుండి ఆఫీసులు మూయించారు; రైళ్ళు నిలిపారు. రైల్వే స్టేషనులో నిల్చిపోయిన ప్రయాణీకులకు వివేకానందరెడ్డి అన్నం పొట్లాలు పంచారు.

నాయకులెంత తపనపడినా కొన్ని బ్యాంకులు, ఆఫీసులు మాత్రం యథా ప్రకారం పనిచేశాయి. ట్రెజరీలో ఉద్యో గులు బంద్ నిర్వాహకులను ప్రతిఘటించ బోవడంతో చిన్నఘర్షణ జరిగింది. పోస్టా ఫీసు దగ్గరకూడా కొద్దిసేపు ఉద్రిక్తంగా వుంది. ఆ గళ్ళు, హోటళ్ళు, సినిమా హాళ్ళసంగతి చెప్పనవసరేదు: దా. కాని అని ఎనా మూతపడిపోయాయి.

బంద్‌పట్ల ప్రజలలో ఆసక్తి లేకపోవ డంవల్లకాబోలు, పెక్కుఆఫీసుల్లో నిర్వా హకులు మూతవేయించి అటుపోగానే మళ్ళీ తలుపులుతెరచి పనిచేశారు. మధ్యాహ్నం 3 గంటలనుంచి ట్రాఫిక్ మామూలుగా తిరిగింది.

పెట్రోలు ట్యాంకర్‌కు అగ్ని ప్రమాదం

మద్రాసు బస్టాండు ఎదురు, వాహబ్ పేట కూడలిలోవున్న పెట్రోలు బంకు దగ్గర 29 తేది రాత్రి ఒక ఆయిల్ ట్యాంకర్ అగ్నిప్రమాదానికి గురైంది. ట్యాంకర్ నుంచి, అండర్ గ్రౌండ్ ట్యాంకుకు డీ సెల్ నింపుతుండినారట. ఎట్లా జరిగిందోగాని హఠాత్తుగా నిప్పంటు కున్నది. ట్యాంకర్ నుంచి మంటలు ఆకా శాని కెగశాయి. రాత్రి 7-30 కి మొద లైన మంటలు, 10 గంటల వరకు ఆర లేదు. ట్యాంకర్ పైప్లు పెద్దశబ్దం చేస్తూ ప్రేలిపోయాయి. అదృష్టం బాగుండి అండర్‌గ్రౌండ్ ట్యాంకు అంటుకోలేదు. లేకుంటే పెద్ద విస్ఫోటనం జరిగివుండేది. 7-40 ప్రాంతంలో ఫైరింజను వచ్చి, రెండు గంటలపాటు హోరాహోరీగా పోరా డిన తర్వాత మంటలారాయి.

సామాన్యులకూ న్యాయశాస్త్ర పరిజ్ఞానం సుబోధకంచేసే విశిష్ట గ్రంథం - వ్యాసలహరి!

ప్రసిద్ధ న్యాయవాది శ్రీ పి. వి. రమణా రెడ్డి రచించిన 'వ్యాసలహరి' గ్రంథావిష్క రణ సభలో వక్తలందరూ ముక్తకంఠంతో- సామాన్యునికి న్యాయశాస్త్ర పరిజ్ఞా నాన్ని అందించే విశిష్ట గ్రంథం అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. 26 తేది సాయంత్రం ఆంధ్రప్రదేశ్ జనరల్ అడ్వొకేట్ శ్రీ వాదాని వెంకట రమణయ్య 'వ్యాసలహరి'ని ఆవిష్క రించారు. వెంకటేశ్వర విశ్వవిద్యాలయం న్యాయశాస్త్ర విభాగ పోస్టు గ్రాడ్యుయేట్ శాఖాధిపతి ఆచార్య పి కోటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు. ఆ శాఖలోనే రీడరు డాక్టర్ టి. వి సుబ్బారావు గ్రంథాన్ని సంక్షిప్తంగానైనా అద్భుతం సమీక్షించారు.

విద్యాగంధం గుబాళిస్తూ రేబాల పట్టాభి రామరెడ్డి పఠనాలయంలో గంభీరంగా హుందాతనం వుట్టిపడేట్లు జరిగిన సభ అది. ఆవిష్కర్త శ్రీ రమణయ్య, సభాధ్యక్షుడు శ్రీ కోటేశ్వరరావు ఇంగ్లీ షులో ప్రసంగించగా, డాక్టర్ సుబ్బారావు మాత్రం ఒక్క ఇంగ్లీషుపదంకూడా దొర్ల కుండా నేటితెలుగులో స్పష్టంగా చక్కని ప్రసంగం చేశారు. ఒక్కరిది అచ్చంగా కోర్టువాదనలాగా ఒకేశైలిలో గంభీరంగా సాగిన ప్రసంగం; మరొకరిది విద్యార్థులకు ప్రొఫెసరు గుక్కతిప్పకోకుండా చెప్పిన పాఠం ఇంకొకరిది ఆత్మీ యత నిండిన సమన్వితుడు, పొందిన అభి ప్రాయాలు గలిగిన రాజకీయవాది స్పీచ్!

సభాధ్యక్షుడు ప్రొఫెసర్ కోటేశ్వర రావు మాట్లాడుతూ తెలుగు భాషాసమితి ప్రచురించిన విజ్ఞానశాస్త్ర సర్వస్వంలోని పదకొండవ సంపుటి, శ్రీ ఆవుల సాంబశివ రావు, సటరాజగారలు వ్రాసిన గ్రంథాలు తప్ప న్యాయశాస్త్ర పరిజ్ఞానానికి తెలుగులో మరో గ్రంథంలేదని; అసలు తెలుగులో న్యాయశాస్త్ర విషయాలు వ్రాయబూనడం సాహసమని, ఆ సాహసానికి పూనుకున్న శ్రీ రమణారెడ్డి ఎంతైనా ప్రశంసనీయుడని

> **ఆవిష్కరణ సభలో గ్రంథకర్త శ్రీ రమణారెడ్డికి పెద్దల ప్రశంసలు**

వెలిబుచ్చారు. కోర్టులో న్యాయశాస్త్ర విభాగంలోకూడా తెలుగుబోధన ప్రవేశ పెట్టబోతున్నారని, అప్పుడు రమణారెడ్డి గారి 'వ్యాసలహరి' ఒక రెఫరెన్స్ గ్రంథం కాగలదని శ్రీ కోటేశ్వరరావు అన్నారు.

కాలం మారిందని. న్యాయశాస్త్ర సంబం ధమైన అనేక సమస్యలను సంబంధించి ఇంగ్లీషురాని సామాన్యులుకూడా అవగా హన చేసుకోవలసిన అవసరంవుందని, ఈ కోణంనుండి చూచినప్పుడు రమణారెడ్డి గారు 'వ్యాసలహరి' ద్వారాచేసినకృషి అ కోవలోవస్తున్న గ్రంథాలకు మార్గదర్శక మవుతుందని, న్యాయశాస్త్ర విషయాలమీద సుబోధకమైన తెలుగులో రమణారెడ్డిగారు సాగించిన రచన ప్రశంసనీయంగావుందని అభి నందించారు ఆయన కలంనుండి ఇంకా అనేక న్యాయశాస్త్ర సంబంధమైన రచనలు వెలువడాలని ఆకాంక్షిస్తూ, కొన్ని కొత్త అంశాలను సూచించారు.

డాక్టర్ సుబ్బారావుప్రసంగిస్తూ న్యాయ సూత్రాలు సాధారణంగా న్యాయశాస్త్రజ్ఞం, న్యాయవాదుల తలగడల క్రింద నిద్రపో తూనో, బూజు పట్టిన గ్రంథాలయాల్లో ప్రగ్గిపోతూనో వుంటాయని, అటువంటి సమయంలో రమణారెడ్డిగారు సామాన్యునికి కూడా అర్థమయ్యేట్లు న్యాయసంబంధమైన సమస్యలతో వ్యాసాలు వ్రాసి పుస్తకంగా ప్రచురించడం హర్షణీయమని అన్నారు.

గ్రంథకర్త శ్రీ రమణారెడ్డి కృతజ్ఞ తలు చెప్పారు వర్తమాన సమాజం కార్య దర్శి శ్రీ అగస్త్యరెడ్డి వెంకురెడ్డి తొలుత స్వాగతం పలికారు ★



పి వి రమణారెడ్డిగారి 'వ్యాసలహరి'ని ఆవిష్కరిస్తున్న అడ్వొకేట్ జనరల్ పి వి రమణయ్య. చిత్రంలో ఎడమనుండి— డాక్టర్ సుబ్బారావు, రమణయ్య ప్రొఫెసర్ కోటేశ్వరరావు, గ్రంథకర్త రమణారెడ్డి.

"ఇది నిజమా?"

పెన్షనుకూడాపొందుతున్న ఒక రిటైర్డ్ బి.డి.ఒ. కు స్వాతంత్ర్యసమరయోధుడుగా పెన్షన్‌ము జారైవట్లు చెప్పకొంటున్నారు. నిజమా!''—అని ఒకరు ప్రశ్నిస్తున్నారు. అంతేకాదు స్వాతంత్ర్యయోధులు కానివారికి కూడా ఇండ్లస్థలాలిచ్చారని, ఇండ్లుకూడా కాంక్షణ అయ్యాయని అంటున్నారు.

హౌసింగ్ కార్పొరేషనులో మాత్రం ఇండ్లనిర్మాణ పరిశీపాదనలేమీలేవు; మేము విచారించాము రిటైర్డ్ బి డి ఒ సంగతి చెప్పగలవారు శ్రీ కె. ఎల్. నారాయణ రావు ఆయన్నుమీరైనా అడగండి, లేదా మేమైనా విచారించి చెప్తాము.

ఒకటి మాత్రం నిజం. నకిలీయోధులు కొందరు పెన్షను పుచ్చుకొంటున్నారు; నెల్లూరు-ఢిల్లీమధ్య తిరిగే ప్రోకర్లున్నారు; వారికి సహాయ సహకారాలందించేవారు న్నారు; అవినీతి నిస్సిగ్గుగా సాగిపోతు న్నది. ఒకసారి తీరిగ్గా ఈ వాహినీవారి పెద్దమనషుల సంగతి పారబట్టాలి!



ఐ. ఎ. ఎస్. కు సెలక్టు అయిన దుత్తలూరు వాసి
ఆర్. చంద్రమౌళీశ్వరరెడ్డి

క్వార్టర్లీ పరీక్షలు

జూనియర్ కాలేజిలు, హైస్కూళ్ళు, అప్పర్ ప్రైమరీ స్కూళ్ళలో క్వార్టర్లీ పరీక్షలు 6 నుంచి 14 తేదీవరకు జరుగు తాయట. హెడ్మాష్టర్లు వచ్చి ప్రశ్నా పత్రాలు తీసుకపోవాలని కామన ఎగ్జామి నేషన్స్‌బోర్డు కార్యదర్శి రాధాకృష్ణారెడ్డి తెలియజేస్తున్నారు.

ఖైదీ పరారీ

నెల్లూరు జైలునుంచి 30 తేది సాయం త్రం నాగేశ్వరరావు అనే ఖైదీ పరారై నాడు. అతడు తిరుపతికి చెందిన నేరస్తు డట.

మరణాలు

ఉదయగిరి విద్యుత్ శాఖ అడిషనల్ అసిస్టెంటు ఇంజనీరు చేబ్రోలు వెంకయ్య (46) 21 తేది గుండెపోటుతో హఠాత్తుగా మరణించారు. అతని స్వగ్రామం కోవూరు. తాలూకా ఆలగానిపాడు. ఆయనికి భార్య వివాహమైన కుమార్తెలిద్దరు, ఇంజనీరింగ్ చదువుతున్న కుమారుడొకరు వున్నారు.

• • •

దగ్గి చిన్నదే (ఎల్ ఎం.పి.) అయినా చాలాకాలం లేదీడాక్టరుగా పేరుపొందిన

-కొనసా 7వ పేజీలో

సాగరస్వాహా

(మొదటి పేజీ తరువాయి)

తిరగబడింది. మొదటగా వెంకటరమణా రెడ్డి నీళ్ళలో మునిగిపోతూ హెల్ప్, హెల్ప్... అని పెద్దగా కేక పెట్టాడట. కాని, ఆ సమయంలో, ఆ పిల్లవాని దాపు కేక వినిపించుకొనివుండి, చేయూత అందించే వారెవ్వరూలేరు. మరి కొద్దిసేపటిలోనే వెంకటరమణారెడ్డి నీళ్ళలోకి [illegible] కుని వచ్చారు. [illegible] మిగ్గిన పిల్లలూ [illegible] వచ్చినవారి [illegible] రాకాసుల మాదిరి, [illegible] వాని [illegible] చిక్కించుకొని [illegible] ఇంకా [illegible] బయట పెట్టడానికి [illegible] కుని ఉన్నారు. వారు ముగ్గురూ అగాధ జలనిధిలో అదృశ్యులై పోయారు.

క్షణాల్లో జరిగిపోయిన ఈ మృత్యు [illegible] విద్యార్థులు, తెప్ప [illegible] చూస్తూ [illegible] పోయారట. అప్పటికి వారిలో ఒకడు తెప్పకొయ్య వరకు పరుగెత్తి తన మిత్రుల ప్రాణాలు రక్షించమని కొలికేకలు పెట్టారట. కాని అది అరణ్య రోదనే అయింది

పోల్లపూడి, శ్రీ చిల్లకూరు సుధీర్‌రెడ్డి [illegible] రాత్రి హాస్టల్‌కి వెళ్ళి తమకుమారుడు — శ్యామసుందరరెడ్డి — నివంతరించి [illegible] తిరిగిమేర [illegible] వెళ్లాలనే సంకల్పంతో, కొడుకుతో మాట్లాడి వచ్చారట. హాస్టల్‌కు వెళ్ళినా సుధీర్‌కు [illegible] చివరిచూపు [illegible] పుత్రికోట [illegible] కల్పిన [illegible] సుధీర్‌కు ఇద్దరు కుమారులున్నారు; [illegible] పెద్దవాడు.

వెంకటరమణారెడ్డి కూడా మైపాడు [illegible] జె. కె. రెడ్డి ఇంటి నుంచి, తమతండ్రి శ్రీ [illegible] రాఘవ రెడ్డికి ఫోన్ చేసి మాట్లాడాడట. వెంకటరమణారెడ్డి రాఘవరెడ్డిగారి రెండవ కుమారుడు మేనకూరు రాధాకృష్ణారెడ్డికుమారుడు, [illegible] పెద్దకుమారుడు శ్రీనివాసులు రెడ్డితో [illegible] చివరి [illegible] కూడా దక్కలేదు.

రాత్రంతా గాలించి [illegible] మృతుల శవాలు దొరకలేదు. మరురోజు (28 తేది) ఉదయం 10.30 గంటల ప్రాంతంలో శ్యామసుందరరెడ్డి, శ్రీనివాసులురెడ్డిల శవాలు [illegible] ముఖద్వారం సమీ

రానికి ఎట్లా పోయారనే ప్రశ్న తలెత్తున్న [illegible] కోరాకోరింగ్ సెంటర్ పర్యా [illegible], సమాధానం చెప్పలేని ప్రశ్న ఇది. మా విచారణలో తెలిసిన విషయాల ప్రకారం, ఈ పిల్లలకు అప్పుడప్పుడు బయట షికార్లకు పోవడం అలవాటేనట. చెన్నారాయునిపాలెం, కృష్ణాపట్నం సముద్రతీరాలకు, కనిగిరి రిజర్వాయర్‌కు ఇదివరలో వెళ్ళివచ్చారట. 28 తేది మధ్యాహ్నం కూడా మైపాడు వెళ్లే విషయం హాస్టల్‌లో చెప్పలేదట. సువమ్మం [illegible] కాలేజీ వారికి కొంత స్వేచ్ఛ ఇచ్చినట్లుంది. ఏపు 30 తేది ఆదివారమే మైపాడు ప్రయాణం పెట్టుకున్నారట; అది ఎందు వల్లనో ఫలించక పోయేసరికి ఈ వారం వెళ్ళారట.

ఈ దుర్ఘటనలో ఆశ్చర్యంగొల్పుతున్న విషయం సముద్రంలో నాలుగు శవాలు పోతుండగానే నలుగురూ మృత్యువాతబడడం. మరో ఆశ్చర్యకరమైన విషయం ఏ పిల్లవాడూ దాపుకుముందు [illegible] నీళ్లు తాగినట్లు కన్పించక పోవడం; కొందరు పిల్లలపై గాయాలు కనపడడం. శ్యామసుందరరెడ్డి ముఖం నల్లగా కమిలి పోవడమేగాక ముక్కుమీద గాయం కూడా వుండింది. శ్రీనివాసరెడ్డి నోటిలో రక్తపుధారలు కన్పించాయి. వెంకటరమణారెడ్డి నోటి వెంట నురుగు [illegible] మైందట.

అలల్లో తెప్పకొయ్య తిరగబడేసరికి, దయపడి, ఆ షాక్‌లో గుండె ఆగిపోయి మరణించి వుండవచ్చో, లేక అలల్లో ఎర్రైనా విషజంతువు కాటేసివుండవచ్చో జరిగివుండ వచ్చు [illegible] మనిషికి ప్రాణాపాయం సంభవిస్తుందంటారు. మైపాడు తీరంలో అప్పుడప్పుడు [illegible] కన్పిస్తుంటాయట. అటువంటి [illegible] దానిని పొట్టన పెట్టుకున్నదేమో. పాపం పోస్టుమార్టం జరిగివుంటే, చావుకు కారణమేదో తెలుసుకునే అవకాశం లభించి వుండేది; ఇప్పుడు అందుకు ఆస్కారం లేదు.

ఎదిగివచ్చిన కొడుకులను అన్యాయంగా కోల్పోయిన నలుగురు దురదృష్టవంతులైన తల్లిదండ్రులకు మా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాము. ★



నలుగురు పిల్లలు సజీవ జలసమాధి కావడానికి దోహదపడిన తెప్పకొయ్యలివే!

తీపుర్రైన వెంటనే వెంకటరమణా రెడ్డి శవాన్ని తీసుకొని నెల్లూరుకువచ్చి, జె. కె. రెడ్డి ఇంట్లో దావువార్త విన్పించారు. అది జిల్లాఅంతా దావానలంవలె వ్యాపించింది. రాత్రి పదయ్యేసరికి మృతుల తండ్రులు ముగ్గురూ మైపాడు చేరుకున్నారు. అప్పటికే సముద్రతీరం జనారణ్యమైపోయింది. చుట్టుప్రక్కల గ్రామాల నుంచికూడా తండోపతండాలుగా జనం వచ్చారు. ఎవరిముఖంలో చూసినా విషాద ఛాయలే! రాత్రికి రాత్రి మూడునాలుగు తెప్పలు, ఒక ఫైబర్‌గ్లాస్ పడవను శవాలు వెతకడానికి సముద్రంలోకి పంపారు. కలెక్టరుగారు కృష్ణాపట్నం నుంచి మరపడవలను తరలించారు. పోలీసు అధికారులందరూ ప్రమాదస్థలానికి చేరుకున్నారు కాని ఎవరు వచ్చిమాత్రం చేయగల్గింది ఏముంది!

ఇంతలోకి, చదలవాడ కృష్ణమూర్తి గారి కొడుకుని ఎవ్వరూ నివారించలేకపోయారు. ఆయనకు ఒకే ఒక కుమారుడు, శ్రీనివాసరెడ్డి (16). ఆరోజు ఉదయమే ఆ పిల్లవాడు తిరుపతినుంచి, చదలవాడ వెంకటేశ్వర్లు కారులో ఇద్దరితో వచ్చాడట. మధ్యలో నాయుడుపేటలో ఆగినప్పుడు తల్లి అన్నం తినమన్నా తినకుండా వచ్చేశాడట. మృత్యుదేవత పిలుపు ఆ పసివాణ్ని తాత్పర్యంగా నెల్లూరుకుజ [illegible] పాపం.

వంలో ఒడ్డుకు కొట్టుకొని వచ్చాయట. తెప్పలో వెతుకున్న ఒకటాంచి ఈ రెండు శవాలను మైపాడుతీరం చేర్చారు.

మధ్యాహ్నం రెండు గంటల వరకు చదలవాడ కృష్ణమూర్తిగారి కుమారుడిశవం ఆచూకీ తెలంలేదు. ఆ రెండు, మూడు గంటలసేపూ అందరిలోనూ ఆతృత. నాయుడుపేట నుంచి వందలాది జనం వచ్చారు. కార్లు, లారీలతో మైపాడు క్రిక్కిరిసి పోయింది. జిల్లా కాంగ్రెస్ నాయకులు వల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఆనం సంజీవ రెడ్డి, కె. వి. సుబ్బారెడ్డి, వేమారెడ్డి రామచంద్రారెడ్డి, సి. వి. శేషారెడ్డి తదితరులంతా వచ్చారు. ఆర్ డి ఒ శ్రీ [illegible] కుమార్ అక్కడే మకాంపెట్టారు. పూర్వాహ్నం 1.30 గంటల ప్రాంతంలో, మైపాడుకు ఈశాన్యంగా ఒక కిలోమీటర్ల దూరంలో, ఒడ్డుకు రెండుకిలోమీటర్లలోపల సముద్రపు అలలలో తేలియాడుతున్న శ్రీనివాసరెడ్డి మృతదేహాన్ని ఫైబర్ గ్లాస్ బోట్ డ్రైవర్ కనిపెట్టి, ఒడ్డుకుచేర్చాడు.

వెంకటరమణారెడ్డి శవాన్ని 27 తేది రాత్రే, మారుతి అంబులెన్స్ వ్యానులో హైదరాబాదుకు పంపేశారు; తక్కినవారి అంత్యక్రియలు 28 తేది సాయంత్రం వారి వారి స్వగ్రామాలలో జరిగాయి.

• • •

హాస్టల్‌లో చదివే విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియకుండా సముద్ర విహా

నెల్లూరుముచ్చట్లు

(6వ పేజీ తరువాయి)

డాక్టర్ వి. కమలమ్మ (83) 30 తేది కాలధర్మం చెందింది. ఆమెకు భర్త (సెయింట్ పీటర్స్ హైస్కూలు రిటైర్డ్ టీచరు వి. ఆంబ్రూస్), ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు వున్నారు. చిన్నకుమారుడు శ్రీ డేవిడ్ భాస్కర్ ఇంజనీరుగా జపాన్‌లో స్థిరపడ్డాడు.

పైరెండు కుటుంబాలవారికి మా సానుభూతి తెలియజేస్తున్నాము.


నీటిమట్టం

సోమశిల		20 . 92 టి. యం. సి.
,,	క్రిందకు విడుదల	8250 క్యూ.
కనిగిరి రిజర్వాయరు		18 . 8 అ.
సర్వేపల్లి	,,	4 . 9 అ.
నెల్లూరు చెరువు		14 . 10 అ.

నెల్లూరు బజారు

మొలగొలుకు (9873)	పుట్టి	2000.00
,, (9874)		2000.00
ఐ. ఆర్. 30	,,	1850.00
సున్నాలు	,,	1725.00
మొ. బియ్యం (70)	బస్తా	280.00
,, (చిల్లరగా)	కిలో	4.50
బంగారు సవరు (8 గ్రా.)		2400.00
వెండి (10 గ్రా)		69.00

9874 ధాన్యం ధర నెల్లూరు కంటే కోవూరు తాలూకాలో పుట్టికి రెండునూరు పందలు ఎక్కువగా వున్నట్లుంది.



మద్రాసురాష్ట్రం సమీపంలోని పెట్రోలుబంకులో తగలబడుతున్న ఆయిల్ ట్యాంకర్.

జిల్లావార్తలు

(5వ పేజీ తరువాయి)

ఆవు, దూడలతో సహా 7 పశువులు చొరబడి కాయట. అవి ప్రస్తుతం శ్రీ షేక్ కలార్ సాహెబ్ స్వాధీనంలో వున్నాయి. పోగొట్టుకున్నవారు గుర్తులుచెప్పి తీసుకుపోవచ్చు.

కోడూరు రక్షాబంధన్

తోటపల్లి గూడూరు మండలం కోడూరు గ్రామంలో ఇటీవల రక్షాబంధన్ కార్యక్రమం జరిగింది. శ్రీ కంపం చిట్టిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆర్ ఎస్ ఎస్ స్వయంసేవక్ శ్రీ వల్లూరు మాధవరావు, శ్రీ ముక్కంటి రవీంద్రబాబు తదితరులు మాట్లాడారు.

గూడూరు టీచర్ల సంతోషం

గూడూరు మండలంలోని టీచర్ల బదిలీల విషయంలో, ఏ ఒక్కరికీ కష్టం కల్గకుండా ప్రవర్తించిన మండలాధ్యక్షుడు శ్రీ దేవూరు విజయమోహనరెడ్డికి యు టి ఎఫ్ నాయకులు కృతజ్ఞతలు చెప్పున్నారు.

గ్రామాలంటే అంత నిర్లక్ష్యమా?

నెల్లూరుటౌన్‌లో రౌండుపో కార్డుపైన అరుకిలోల చక్కెర యిస్తుంటే, పల్లెలలో రెండుకిలోలుయిస్తు పనిచేపెడుతున్నారే. గ్రామాలంటే ప్రభుత్వానికెందుకింత నిర్లక్ష్యం అని ప్రశ్నిస్తున్నారు గుర్జూరువారిపాలెం రైతు శ్రీ తిరుమూరు వెంకరెడ్డి. గ్రామాలలో వుండేవారు కూలీలు, బీదలు, ప్రాంగణాలు, అనికూడా ప్రశ్నిస్తున్నారు.

బయట మార్కెట్‌లో చక్కెరధర విరిచేనే నోరు చెక్కిపోతున్నది. కలెక్టర్‌గారు పైనెలనుంచి అయినా పల్లెలకి రెండుకిలోల పంచడం అవసరం.

జమీన్ రైతు చందా
సంవత్సరం చందా రూ. 76-00
ఆరు నెలలకు రూ. 40-00
విడి ప్రతి రూ. 1-50

గూడూరు డి॥ ము॥ మేజిస్ట్రేటు కోర్టులో

O. S. No 475/18

జెరల్ల నాగిరెడ్డి -వాది

Vs

పెట్ల కేశిరెడ్డి -1వ ప్రతివాది

దావా నోటీసు

ప్రొంసరీనోటు ఆధారముగా నిమిత్తము వాది మీమీద పైదావా దాఖలు చేసియున్నారు. అందుకు మీరు ఆక్షేపణలున్న ఎడల 18-10-89 తేది ఉ॥ 10-30 గం॥కు పైకోర్టుకు హాజరై తెలుపుకోవలయును. లేని ఎడల దావా మీ పరోక్షమున ఏకపక్ష తీర్మానించబడునని తెలియజేయడమైనది.

-వాకాటి సుబ్బారామిరెడ్డి, అడ్వకేటు

నెల్లూరు ప్రి॥ డి॥ ము॥ కోర్టులో

O. P. No. 20/89

పి. వెంకటస్వామి -పిటీషనర్

Vs.

Nill -రెస్పాండెంట్

To,

ఎవరికి సంబంధించిన వారికి

పై నంబరున పిటీషనరు, తన భార్య ధనమహాలక్ష్మమ్మ చనిపోయినందున ఆమెకు చెందిన అరుణా షుగర్స్ లిమిటెడ్ లోని 50 షేర్లు తన పేరికి మార్చుకొనుటకు వీలుగా సక్సెషన్ సర్టిఫికేట్ ఇవ్వవలసినదిగా కోరుచూ పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్ నోటీసు నిమిత్తం 18-10-89 తేది వాయిదా వేయబడియున్నది. ఎవరికైనా ఏలాంటి అభ్యంతరములు యున్నయెడల పై తేదిన పై కోర్టువారి ఎదుట హాజరయి ఆక్షేపణలు తెల్పుకోవలసినది.

-టి. బాలలు, పిటీషనరు వకీలు

ప్రకటన

నెల్లూరు కాపురస్తురాలు శ్రీమతి యం. ప్రభావతి అను నేను నెల్లూరు బాలాజీ నగర్ కాపురస్తులు టి. కె. రాజమ్మగారి వద్దనుండి డోర్ నం. 19/67 గల సుమారు 84 అం॥ స్థలం కొనుగోలు చేయదలచి విక్రయ అగ్రిమెంటు వ్రాసుకొనియున్నాము. ఇందు మీద ఎవరికైనా ఏలాంటి ఆక్షేపణలున్న ఎడల 25-9-89 తేది లోపల తెలుపుకొనవలసినది. లేని ఎడల మేముగాని సదరు ఆస్తిగాని బాధ్యత వహించము.

యం. ప్రభావతి
16/1902, శ్రీనివాస అగ్రహారం
నెల్లూరు.

పినాకినీతీరం

(2వ పేజీ తరువాత)

...మరు. [illegible] జిల్లాలో [illegible] మునిగిపోతున్న ఆ పలుగురు విద్యార్థులు శ్రీయుతులు ఆదాల రామిరెడ్డి, సుధీర్ రెడ్డి, వరలాల కృష్ణమూర్తి, మేకపాటి రాజమోహన్ రెడ్డిగార్లకు నా [illegible] తెలియజేస్తున్నాను.

సంతకాలు.

శాపనార్థాలు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ముఖ్యమంత్రి రామారావుకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరించి సమర్పిస్తారట. అందులో నా భాగం నాలుగులక్షలు అంటున్నారు మన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. వి. సుబ్బారెడ్డి. రాష్ట్రంలో కోటి సంతకాల సేకరణ జరగాలంటే జిల్లాకు నాలుగులక్షల వంతున జరిగితేనే ఆదిసాధ్యం. చేయించినా చేయించకపోయినా జిల్లాకోటా నాలుగులక్షలన్న మాట!

సంతకాలతో దింపడానికి రామారావు రాళ్లాయా? పిల్లికాపాలకు వట్లు తెగుతాయా? చెన్నారెడ్డి ఈ కోటిసంతకాల ఉద్యమం మొదలుపెడితే, కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ వెంగళరావు మిత్రపక్షాల సహాయం లేకుండా కాంగ్రెస్‌తో తెలుగుదేశంపై ఒక్కటే పోటీచేయమను మా తడాఖా చూపిస్తాం అని ఒక సవాల్ విసిరిపోయారు. సంతకాలతో, సవాళ్ళతో రామారావు ముఖ్యమంత్రిత్వం పోయేట్లుంటే వెంగళరావుగారి చేతినుండి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షత పోకముందే, అది డాక్టర్ చెన్నారెడ్డిగారి చేతికి రాకముందే రామారావుగారు మద్రాసుకు చేరుకొనివుండాలి!

సంతకాలతో చేకూరే ఫలితం ఏమీ వుండదు. కాంగ్రెస్‌వాదులు చేయలుముడుచు కొని కూర్చోకుండా, ఏదో ఒక పని కల్పించుకొని ఈ కార్యక్రమం చేపట్టడం మినహాయిస్తే, కోటిసంతకాల జాగిరం రాష్ట్రపతికి ఇస్తే దాని ఆధారంగానే రామారావును అధికారం నుండి తొలగించడానికి వీలుండదా? కోటి సంతకాలతో రామారావును పదవీచ్యుతుడ్ని చేసే అవకాశముంటే వ్రాతపత్రాలన్నీ చేసిపోలేదు. పదికోట్ల జనాభాకైనా కోట్ల సంతకాలతో రాజీవ్‌గాంధీని గద్దెదింపవచ్చని ప్రెసిడెంటుకు మహజరు సమర్పించలేదా? ప్రజాదరణనెయిడసి సంతకాలు ఎట్లా పరిమాణాలు ఉంటాయి? సంతకాలతో దింపడం ఎక్కించడం జరిగేట్లుంటే ఎన్నికలు, పార్లమెంటు, శాసన సభలు ఈ తతంగమంతా ఎందుకు?

కాంగ్రెస్ నాయకులు ఇటువంటి వెర్రిమొర్రి ఆలోచనలు తలపెట్టడమే హాస్యాస్పదం. రామారావు విజయాపెన్ని ప్రజాభిమాన్యపు హృదయాలకు హత్తుకునేట్లు చేయగలగాలి. నటులు, వాస్త్రాలతో కూడిన కరపత్రాలతో గ్రామాలను ముంచెత్తాలి. అది చేయగలిగితే పత్రికలలో వాగ్వాదానికి దిగవలసిన అవసరంలేదు; చేతి, కాలి ప్రేలి ముద్రలు, కుడిఎడమ చేతుల సంతకాలతో నివేదికలు అందజేయవలసిన అవసరంలేదు. ప్రజలే ఓటు దుడ్డు కర్రతో తెలుగుదేశం నడుం విరగగొడు తారు; రామారావుగారిని త్రిశంకుస్వర్గంలో పెడతారు! ఆ పనిచెయ్యలేక సంతకాల ఉద్యమాలు, శాపనార్థాలు పత్రికలలో జారీ చేసినందువల్ల ప్రయోజనమేమిటి? కాంగ్రెస్‌వాదులలో ఐక్యత కావాలి; వారు ప్రజల మధ్యకు పోవాలి!

—నారా

నాటకాలు

(4వ పేజీ తరువాత)

ర్శనము ఇచ్చెడివారు. ఆ దినములలో ఈ ప్రదర్శనములకు ఒక్కొక్కదానికి రూ 200/-ల నుండి రూ 450/-ల వరకు కలెక్షన్లు వచ్చెడివి. ఖర్చులుపోను మిగిలిన సైకంతో ప్రెస్సులు- కలైన్లు- స్టేజి పరికరములు కొనుట, బీదవిద్యార్థులకు జీతములు, పుస్తకములు మున్నగు వాటిని భరించెడివారు.

1911 లో శ్రీ రావిప్రోలు సుబ్రహ్మణ్యం బళ్ళారి వెళ్ళియుండి అచ్చట కీ॥ శే॥ ఆంధ్రనాటక పితామహ ధర్మవరం రామకృష్ణమాచారివద్ద కొంత నాటక శిక్షణను పొంది; వారిచే రచింపబడి, అముద్రితములై, ప్రాత ప్రతులుగానున్న ప్రహ్లాద- లవకుశ- కృష్ణలీల- బృహన్నల నాటకములతో నెల్లూరు చేరెను.

1912 లో శ్రీనివాస సభ అనుదానిని స్థాపించి 'విమల', 'మదాలస' అనురెండు నాటకములాడి శ్రీ రావిప్రోలు తగిన ప్రోత్సాహముచేత కృషిచేయు తెను

బాల్యమునుండి శ్రీ రావిప్రోలు- నేలనూతల- ఒద్దిరనూ [illegible] ఇం కొన్ని [illegible] బంధువులుగాడా ఉండిరి. వ్యాయామవిద్య, సంగీత విద్యాభ్యాసములందును వీరు కలిసియుండిరి. అనాటి ఎ. బి. యం. హాయిస్కూలులో వీరి విద్యాభ్యాసము సాగెను. ఆ స్కూలులో వీరికి గొప్ప షేక్స్పియర్ అభిమానిగు శ్రీ కాకటూరి వేంకటరామయ్య, శ్రీ మంత్రిరాజా సుబ్బారావు (నేటి ప్రసిద్ధ నాటకమైన శ్రీకృష్ణతులాభార రచయిత) ఉపాధ్యాయులైయుండిరి. వీరి ప్రోత్సా

హమున కొన్ని సందర్భాలలో కొన్నినాటకములలోని సీన్లు పురప్రముఖుల సమక్షమున ప్రదర్శించుచు, పై ఇద్దరును నటులుగా పేరొందుచుండిరి. ఈ పరిస్థితులన్నిటినిబట్టి 1918 లో ఈ ఇద్దరును జ్ఞానోదయ సమాజమును స్థాపించి కొందరు మిత్రులను కలుపుకొనిరి. శ్రీయుతులు నెల్లూరు నాగరాజారావు- శ్రీనివాసాచారి, కాశీ చెంచు- రావిప్రోలు - నేలనూతల ఆ సమాజసభ్యులై యుండిరి. ఈ సమాజమునకు పై చెప్పబడిన వేంకటరామయ్య గారు అధ్యక్షులు, శ్రీ సుబ్బారావుగారు ఉపాధ్యక్షులై శిష్యులకోరికపై సమాజాభివృద్ధికి తోడ్పడిరి.

వీరి మొదటి ప్రదర్శనము 'ప్రహ్లాద'. రెండవది 'చిత్రనళీయము'. ఈ రెండివలన భక్తి, కరుణరస ప్రవాహములతో నెల్లూరు తన్మయమై వీరికి గొప్పకీర్తిని కల్గించెను. వీరి నాటకములలో నాయక శ్రీ కందాడై శ్రీనివాసాచారి. వీరుధరించిన స్త్రీ వేషము, అనన్యసాధ్యము. అనుపమము, సంగీత జ్ఞానము, పలుకుబడి చూసి తీరవలసినదేగాని, చెప్పవీలు లేనిది. లీలావతి, దమయంతి, సీత, చిత్రాంగి, యశోద, ద్రౌపది, ప్రమీల. ఆ పై టి ("విజయనగర పతనము) మున్నగునిబిన్న పాత్రలలో ఆయా రూపములు మూర్తీభవించినవా అన్నట్లు నటించి పేరొందెను. వీరి గతించినపిదపనే నెల్లూరులో శ్రీ పాత్రధారణమున పేరొందినారని మనము వినెడి వ్యక్తులు రంగమున ప్రవేశించిరి.

శ్రీ వదేశయ్యగారే ఈ సమాజము



రంగనాథుని దేవాలయ ధర్మకర్తలుగా ప్రమాణస్వీకారం చేస్తున్న మంకు వెంకటేశ్వర్లు, పులిమి దినకరరెడ్డి, యర్లపల్లి అమృతవల్లి, అలపాటి దశరథకుమారి, తేలితేటి వినసుబ్బయ్య; మధ్యలో ఆనం వివేకానందరెడ్డి.

వారికిగూడ సంగీతదర్శకులై ఈ నటకులకు, నాటకములకు మెరుగులదిద్ది ప్రశంసించిరి.

1915 ప్రాంతంలో నెల్లూరులో జరిగిన ప్రొవిన్షియల్ కాన్ఫరెన్సుకు మహాత్మా గాంధీహాజరయ్యారు. అనాడు జిల్లాకలెక్టరు శ్రీ రామచంద్రరావుగారు ఈ సమాజమువారు ప్రహ్లాదను ప్రదర్శించునట్లు ఏర్పాట్లు చేసెను. గాంధీగారు దీనిని తిలకించి పులకితులై అనాడు (సోమవారము) తనమౌనవ్రతమును విడిచి నటులను ప్రశంసించి, ఆశీర్వదించి, ప్రజలకు సందేశమిచ్చిరి.

—(సశేషం)

నటుగుడు

(4వ పేజీ తరువాత)

శ్రీనివాసులురెడ్డిగాని, ఆ యనతోటివున్నవారుకాని నిన్నగాక మొన్నటివరకు అధికారం అనుభవించినవారు; జిల్లాలోని కాంగ్రెస్ వారందరూ 1982 నుంచి, ఏడేళ్లగా అధికార అవకాశం నెలవలే వున్నారు. సమీప భవిష్యత్‌లో అధికారం రాదనితెలిసినా, ఎన్ని పరాజయ పరాభవాలెదురైనా ఓర్పుతో వున్నారు. ఇప్పుడైనా కాంగ్రెస్ గెలుస్తుందన్న, అధికారంలోకి వస్తుందన్న గ్యారంటీ ఏమీలేదు. అటువంటప్పుడు శ్రీనివాసులురెడ్డిగారు తపంటలానుగా తనకంటే ముందునుంచి కాంగ్రెస్‌లో వుండి, పద్మాలౌక్య దశాంతం పీపుల పగులగొట్టించుకున్నవారికి అవకాశం ఇవ్వడం గౌరవప్రదంగా వుండదా? అది ఆయన ప్రతిష్ఠను ఇనుమడింపజేయదా? ఆలోచించండి!

పరీక్ష వ్రాసేవారందరూ పాసైతీరాలన్న రూలేమీలేదు; అందరూ పాసైతే పరీక్షలెందుకు? దండగ; కాని పాఠంచెప్పే అయ్యవారే పరీక్ష వ్రాయవలసివచ్చి, ఫెయిలైతే ఎంత తలవంపులుగావుంటుందో చెప్పాల్నా? అటువంటి పరాభవమే ఎదురైంది. ఒక జిల్లా అధికారికి, పాపం!

ఆంధ్రప్రదేశ్ యూనివర్శిటీ, పబ్లిక్ రిలేషన్స్‌లో ఒక పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లొమాకోర్సు నిర్వహిస్తున్నది; పేరెందుకుగాని, జిల్లాలోని ఒక పబ్లిక్ రిలేషన్స్ అధికారి ఉద్యోగస్థుడు, వుండకుండా ఈ పరీక్షకు హాజరైనారు. పరీక్షకు ఐదుపేపర్లుంటాయట. వాటిలో పబ్లిక్ రిలేషన్స్ మేనేజిమెంట్ అనేది ఒకటి. పాపమా అధికారి ఆ పేపరులోనే డింకీ కొట్టారు. పడుపుపోయింది. ఎవరికి చెప్పుకున్నా ఎగతాళిచేస్తారని, సిగ్గు దాచిపెట్టుకుని వుండినవార్తను, అతడి ఖర్మకాలి, నాచెవినేపడింది. ఒక తీరదీపు- ఆ అధికారికి నెల్లూరునుంచి ప్రమోషన్‌మీద బదిలీ అయిపోయింది.

పబ్లిక్‌రిలేషన్స్ మేనేజిమెంట్‌లో ఫెయిలైన పబ్లిక్‌రిలేషన్స్ అధికారికి ప్రమోషనిచ్చిన అంధ్రప్రభుత్వపు- నీ ఘనతను పొగడ నా తరమా?

★

పంచాంగం

వినాయక చతుర్థి

4 తేది సోమవారము వినాయకచతుర్థి

ముహూర్తములు

7 తేది సప్తమి గురువారము ఉదయం 9-42 గంటలకు ఉపనయన, వ్యాపారారంభ. వివాహములకు తులాలగ్నము.

సెప్టెంబర్ తిథులు

భాద్రపదమాసము

2 శని	విదియ	ప. 1-40	గం.వ
3 ఆది	తదియ	ప. 3-25	,,
4 సోమ	చతుర్థి	ప. 5-25	,,
5 మంగళ	పంచమి	రా. 7-40	,,
6 బుధ	షష్ఠి	రా. 9-30	,,
7 గురు	సప్తమి	రా 11-25	,,
8 శుక్ర	అష్టమి	రా. 12-10	,,

-స్వయంపాకుల శ్రీనివాసులు
ఎం. ఎ.

గుంటూరు లోక్ సభ సీటుకు సినీనటుడు కృష్ణ పోటీ?

గుంటూరు జిల్లాలోని 4 పార్లమెంట్ సీట్లలో ఒకదానికి పోటీచేయటానికి తనకు అవకాశమివ్వవలసి రాజీవ్‌గాంధీని హీరో కృష్ణ కోరినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈయన చిత్రం 'సాహసమే నా ఊపిరి' శతదినోత్సవం సెప్టెంబరు 10 వ తేదీ గుంటూరులోని బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో బ్రహ్మాండంగా జరుగుతుంది. కేంద్రీయ గ్రామీణాభివృద్ధి మంత్రి శ్రీ జలగం వెంగళరావు, సమాచారశాఖా మంత్రి శ్రీ భగత్, అఖిలభారత కాంగ్రెస్ కమిటీ నాయకులు శ్రీ కె. ఎల్. భగత్ హాజరవుతారు. ఆ రోజు సభకు మూడులక్షలమందికి పైగా ప్రజలు తరలివచ్చే ఏర్పాట్లు జరుగుతున్నాయి.

గండిపేట రహస్యం

విశ్వామిత్ర సృష్టికి ప్రతిసృష్టిగా వర్మా ప్రొడక్షన్స్‌వారి రాజకీయ వ్యంగ్య చిత్రం 'గండిపేట రహస్యం' శరవేగంతో తయారైంది. ఇదికూడా ఎన్నికలకుముందే విడుదలై గొప్ప సంచలనం సృష్టించబోతుంది. ఇందులో విజయలక్ష్మి, నరేష్, నాగబాబు, ప్రభాకరరెడ్డి, నరసింహరాజు, సారధి, చలపతిరావు, జీవా, రమేష్‌నాయుడు, అమృతం నరసింహమూర్తి, లలిత, అనూరాధ, అరుణ, ప్రమీల, కార్తికేయుడు, పృథ్వీరాజ్ నటించారు. నిర్మాత డాక్టర్ వి. ఎల్. రావు, దర్శకత్వం డాక్టర్ ప్రభాకరరెడ్డి.

భారత్ బంద్

అధిష్ఠానంపై స్వార్థపరులైన రాజకీయ నాయకులవల్ల బంద్‌లు జరుగుతున్నాయి. ఇందుపల్లి సామాన్య ప్రజానీకం ఎన్నో కష్టనష్టాలకు గురవుతున్నారు. అసలు దేశప్రగతే ఈ బంద్‌ల వల్ల కుంటుపడుతోంది. ఈ అంశం ప్రాతిపదికగా కోడి రామకృష్ణ దర్శకత్వంలో తయారౌతున్న చిత్రం 'భారత్ బంద్'.

> రాజీవ్‌గాంధీకి దరఖాస్తు-
> సాహసమే నా ఊపిరి
> శతదినోత్సవంలో
> కేంద్రనాయకుల ఎదుట
> బలప్రదర్శన

సెప్టెంబర్ 1 నుండి సినిమా కార్యక్రమాలాపాలు

సెప్టెంబర్ 1 నుంచి మద్రాసులోని సినిమాపరిశ్రమ పక్షవాతానికి లోను కానున్నది. ఈ విషయమై సినీ నిర్మాతల కార్యాచరణసమితి, సినీకార్మికుల సమాఖ్య ఒక నిర్ణయానికి వచ్చారు. ఆ తేదీనాటికి ఇరువర్గాలవారు ఒక ఒప్పందానికి రాని పక్షంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎం. కరుణానిధి పరిష్కారానికి విడిచిపెట్టడం జరుగుతుంది. ఆయన జోక్యంతో పరిస్థితులు చక్కబడవచ్చు.

"మన్నెంలో రామరాజు"గా కృష్ణ

పి. చంద్రశేఖరరెడ్డి వంటి దర్శకుల వద్ద అసిస్టెంటుగా పనిచేసిన మన్నె రాధాకృష్ణ తొలిసారిగా డైరెక్ట్ చేస్తున్న చిత్రం "మన్నెంలో రామరాజు". ఇందులో హీరో కృష్ణ. మాటలు పరుచూరి బ్రదర్స్. పాటలు : ఆత్రేయ. సంగీతం : కె. వి. మహాదేవన్. కెమెరా : వి. ఎస్. ఆర్. స్వామి ★

విశ్వామిత్రకు ఎన్నో చిత్రాల పోటీ!

వార్తను ఎప్పుడు ఎలా వెలువరించాలో దాసరి నారాయణరావుకు తెలిసినట్లుగా మరెవ్వరికీ తెలీదేమో. చాలాకాలంగా ఈయన 'విశ్వామిత్ర' టి.వి. సీరియల్‌ని రూపొందిస్తున్న విషయం వార్తల్లో వస్తూవచ్చింది. ఈ విషయమై అప్పట్లో ప్రశ్నించేయలేదిగినా తనదేం తెలియదంటూ తప్పుకుంటూ వచ్చారు. ఇప్పుడు ఆ సస్పెన్సు ఆసన్నమైనట్లుంది. అమాంతంగా బహిరంగ ప్రకటన చేసేశారు. నేషనల్ నెట్‌వర్క్‌లో హిందీలో టెలికాస్ట్ అయ్యే ఈ సీరియల్ లో 'మహాభారత్'లో భీష్ముడుగా అసమాన చాతుర్యంతో నటిస్తున్న ముఖేష్‌ఖన్నా ప్రధానపాత్రధారి. సెప్టెంబర్ 1న మద్రాసులోనే షూటింగు ప్రారంభం. మద్రాసు కమ్యూనికేషన్స్‌వారు 'సావర్' చేసే ఈ టి.వి. సీరియల్ వెండితెర "బ్రహ్మర్షి విశ్వామిత్ర"ను అన్నివిధాలా మించి అజాంగోపాలాన్ని అకర్షించగల దనడంలో అతిశయోక్తి ఏమీలేదు. 45 నిమిషాల ప్రసార కాలపరిమితిగల యెపిసోడ్స్ మొత్తం 37 వుంటాయి.

> మద్రాసు
> సినిమా
> వార్తలు

వాల్మీకి

"బ్రహ్మర్షి విశ్వామిత్ర"కు పోటీగా వెలువడుతున్న మరో చిత్రమిది. సురేష్ ఓబెరాయ్ ప్రధానపాత్రధారి. భారీఎత్తున ఒక బొంబాయి నిర్మాత రూపొందిస్తున్న చిత్రం.

"బ్రహ్మర్షి విశ్వామిత్ర" లో పరోక్షంగా ప్రధానిపై విసుర్లు

ఏ"సర్వాధికారాలనూ గుప్పిట్లో పెట్టుకొని, విమర్శించిన వారి నోళ్లను నొక్కి పట్టేం గడుపుకునేరోజులు ఇక సాగవు!" అని ఇంద్రుడ్ని విశ్వామిత్రుడు కోప్పడతారట. అంటే, ఈ చిత్రంలో ఇంద్రుడు విలన్. ఇంద్రలోకాన్ని ఢిల్లీకి, ఇంద్రుడ్ని ప్రధాని పదవికి ప్రతీకాలుగా పెట్టి, కొన్ని సన్నివేశాలు సంభాషణలు 'బ్రహ్మర్షి విశ్వామిత్ర' చిత్రంలో పొందుపరచబడ్డాయట. ఇంద్రుడ్నే విశ్వామిత్రుడు 'కుత్రకుంక' అనడంగాని 'అర్భకుడు' అని కుత్రతవాగా విమర్శించేంత వరకు ఉందట. ఈ సంభాషణలు ఎన్నికల సమయంలో ఉపయోగపడతాయని ఎన్.టి.ఆర్ అభిప్రాయం కాబోలు!

ఉత్తరాది నిర్మాతలను మెచ్చుకోవాలి

నేడు చలనచిత్ర జగత్తు అధోగతి పొందడానికి మూలకారణం తారల మితిమీరి ఎడా పెడా చిత్రాలు అంగీకరించడమే ననీ, అందువల్లే ఎన్నో చిక్కులను ఎదుర్కోవలసి వస్తున్నదనీ బొంబాయి నిర్మాతలు అంగస్యంగా గుర్తించారు. అందరూ కలిసి ఆలోచించారు. చివరికి ఒకే త్రాటిమీద నడవడానికి నిశ్చయించారు. ఇందుకు వారెంతైనా ప్రశంసనీయులు. తీవ్రసంక్షోభంలో చిక్కుకున్న చిత్ర పరిశ్రమను ఓ గట్టుకు చేర్చడానికి అమితాబ్ బచ్చన్, శ్రీదేవి, ధర్మేంద్ర, అనిల్ కపూర్, మాధురీదీక్షిత్‌లాంటి పేరుమోసిన తారలను సైతం కొత్త చిత్రాలలో బుక్

-తరువాయి 10వ పేజీలో



"పల్నాటి రుద్రయ్య"లో విజయశాంతి, సుమన్.

తెలుగు సినిమా కళాకారులకు కళాబంధు లక్షరూపాయలవిరాళం

టి. సుబ్బరామిరెడ్డి సమర్పించిన "స్టేట్ రౌడీ" విజయోత్సవంలో పేకేటి శివరాం వ్యాఖ్యానం తర్వాత మెద్రాసులో దగ్గది ఎన్. పి. బాలసుబ్రహ్మణ్యం ఉపన్యాసం. చిరంజీవి అభిమానులను ఉద్దేశిస్తూ ఆయన "కేవలం ఒక బ్రేక్ డాన్స్ చేస్తేనో, డిష్యుం డిష్యుం అని పడిపోతేనో చిరంజీవి వరకా చేసే మీరు ఈలలు వేస్తారు, చప్పట్లు కొడతారు. అందుచేత అలాంటి చిత్రాలకే చిరంజీవి పరిమితమైపోయాడు. చిరంజీవి అపూర్వమైన నటుడు. ఆయన నటించే కళాత్మక చిత్రాలను కూడా మీరు ఆదరించాలి. అప్పుడే ఆయన్ని మంచి పాత్రలలో చూడగలరు. ఆయనలోని గొప్పనటుడ్ని ప్రోత్సహించండి." అని బాలసుబ్రహ్మణ్యం అభ్యర్థించారు.

ఈ విజయోత్సవం సందర్భంగా మన రాష్ట్రంలోని జాతీయ కళాకారులకు కళాబంధు టిక్కవరపు సుబ్బరామిరెడ్డి లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించారు.

> స్టేట్ రౌడీ సభలో
> చిరంజీవి
> అభిమానులకు
> ఎస్. పి. సలహా

వరదల ప్రభావం

వెలరోజుల వ్యవధిలో కోస్తాజిల్లాల వారీవర్షాలు, వరదలు ముంచెత్తడంతో రాష్ట్రానికి ధాన్యాగారమైన ప్రాంతాలలో తీవ్రమైన నష్టం జరిగింది. లక్షలాది ఎకరాలలో వరిపంట నాశనమైంది. ఈ ప్రాంతం నుంచే ఎక్కువగా తెలుగు చలనచిత్ర నిర్మాణకేంద్రమైన మద్రాసుకు ధన అందుతూండేది. ముఖ్యంగా పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాలనుంచే కొనుగోలుదారులు వస్తూండేవారు. ఈ వరదనష్టం ప్రభావం తెలుగు చిత్రపరిశ్రమపై అంతో ఇంతో వుండితీరుతుంది.

సెకండరీ గ్రేడ్ టీచర్లు కావలెను

నెల్లూరు మూలపేట వేదసంస్కృతోన్నత పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల ఖాళీలు 2 భర్తీచేయుటకు దరఖాస్తులు అర్హత కలిగిన 31.8.89 నాటికి 38 సం॥ నిండని అభ్యర్థులు రిజిస్టర్డు పోస్టు అక్‌నాలెడ్జ్‌మెంటు 8.9.89 తేది నాటికి చేరునట్లు ఈ క్రింది చిరునామాకు పంపి 10.9.89 సాయంత్రం 4 గం.కు ఒరిజినల్ సర్టిఫికేట్లుతో వేదసంస్కృత పాఠశాల మూలపేటలో ఇంటర్వ్యూకు హాజరు కావలయును.

కరెస్పాండెంట్

వేద సంస్కృతపాఠశాల

మూలపేట

నెల్లూరు-524 001

కావలి అర్. డి. ఓ. కోర్టులో
అప్పీలు నెం. అర్. పి. ఓ. 6918/88
[illegible] 487/1987 పైన అప్పీలు.

Vs.

[illegible]

ఉపయుక్తంగా [illegible] 16-9-89 తేదిన [illegible] 11 గంటలకు [illegible]

-ఆర్.ఎస్. కాలేవ, అప్పీలెంటు అడ్వకేటు
నందలూరు, కడప జిల్లా.

నెల్లూరు 1వ అ॥ ము॥ కోర్టులో
E P. No. 82/81
O. S. No. 330/67

[illegible]
8-9-89 తేది ఉ॥ 10 గం॥ మొదలు [illegible]

1. సర్వే నం. 179బి2, [illegible] 6.28 [illegible]
2. సర్వే నం. 179బి యు 4.69 [illegible] 8860/-.

[illegible]

-కె. [illegible]
డి. హో. తరపున అడ్వకేటు

నెల్లూరు జిల్లా బలిజ-తెలగ-కాపు సంఘీయుల

సంతాప సందేశం

[illegible]

(RAYALU)
అధ్యక్షులు

పెండ్లిండ్లు

మాజీ [illegible] మంత్రి, [illegible] కాంగ్రెస్ ప్రచార కమిటీ సభ్యుడు శ్రీ [illegible] శ్రీనివాసులురెడ్డి [illegible] 20 తేది [illegible] కళ్యాణమండపంలో జరిగింది.

[illegible] పెండ్లి [illegible] కాంగ్రెస్ [illegible] శ్రీనివాసులురెడ్డి. [illegible]

[illegible] 28 తేదినెల్లూరులో [illegible] కాంగ్రెస్ [illegible] సంఖ్యలో [illegible]

రాజకీయ [illegible] అదే!

• • •

[illegible] కాంగ్రెస్ [illegible] 25 తేది హైదరాబాదులో వివాహం [illegible]

హైదరాబాదుకు [illegible] సినిమా [illegible] సుబ్బరామ రెడ్డి [illegible]

[illegible] సుబ్బరామ [illegible]

విలంబ్రిమేమిటంటే, [illegible] సినీతారలమేద, [illegible] సుబ్బరామ [illegible]!

• • •

కొన్ని సంవత్సరాల [illegible] కాంగ్రెసు నాయకుడు, మాజీ [illegible] శ్రీ [illegible] సంజీవరెడ్డి [illegible] శ్రీ కె. గోపాలరెడ్డి కుమారుడు గోపాలకృష్ణారెడ్డి వివాహం 17 తేది తిరుపతి [illegible] హోటల్ కళ్యాణమండపంలో జరిగింది.

మనువరాళ్ల పెండ్లిళ్లకు శ్రీ సంజీవ రెడ్డి [illegible] తిరుపతి; [illegible]!

• • •

నెల్లూరు ప్రథమ పౌరుడు, [illegible] శ్రీ [illegible] రమేష్‌రెడ్డి [illegible] 17 తేది నెల్లూరు టి. టి. డి. కళ్యాణవేదికమీద [illegible]

శ్రీ [illegible] శ్రీనివాసులురెడ్డి- [illegible] కుమారుడు [illegible]

మద్రాసు. శ్రీ [illegible]

ఇవి ఆ రెండు [illegible] రమేష్‌రెడ్డి [illegible]!

• • •

మాజీ ఎం. [illegible] హైదరాబాదు తెలుగు దినపత్రిక 'సాయం కాలం' సంపాదకుడు, [illegible] 18 తేది [illegible] కళ్యాణమండపంలో జరిగింది.

శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి [illegible]

• • •

[illegible] నెల్లూరు [illegible] 26 తేది [illegible] జరిగింది.

[illegible]

• • •

[illegible] హైదరాబాదు [illegible]

[illegible] -తరువాయి 11 వ పేజిలో

-తరువాయి 11 వ పేజిలో

సింహపురి

(4వ పేజి తరువాయి)

[illegible] అసలు కాలువలే పడకుండాపోయాయి.

నాగార్జున ఫ్యాన్స్ అన్నదానం

అక్కినేని నాగార్జున అభిమానుల సంఘం తరఫున, నాగార్జున పుట్టినరోజు [illegible] 1600 మంది పేదలకు అన్నదానం చేశారు. స్టేట్‌వైడ్ అక్కినేని నాగార్జున యువసేన అధ్యక్షుడు శ్రీ ఎజి. [illegible] కార్యదర్శి శ్రీ బి. రాజా ఈ కార్యక్రమం నిర్వహించారు.

టి వి ల షాప్

టి వి ల రిపేర్‌షాపు - ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్‌లో [illegible] టివిల అమ్మకాలుకూడా మొదలుపెట్టారు, [illegible] ఈ షాపులో టి విల సేల్సును [illegible] డాక్టర్ [illegible] ప్రారంభించారు. [illegible]

మోటార్ డ్రైవింగ్‌స్కూలు

శ్రీ [illegible] డ్రైవింగ్ స్కూలు [illegible] 20 తేది [illegible]

అక్కినేని జన్మదినం

నెల్లూరులోని అక్కినేని [illegible] 20 తేది [illegible]

• • •

[illegible] సుందరరామరెడ్డి, [illegible] నెల్లూరు - 8 చిరునామాకు వ్రాయండి.

నిర్మల చలపతిగుప్త ట్రస్ట్

నెల్లూరు [illegible] ప్రముఖుడు శ్రీ డి. చలపతిగుప్త-నిర్మల చలపతిగుప్త ట్రస్టుపేరుతో ఒక సేవాసంస్థ ప్రారంభించారు. ఈ ట్రస్టుద్వారా సంగీతం,

---

[illegible] ★

సినిమా

(9వ పేజి తరువాయి)

[illegible] ఫిలిమ్ [illegible] 12 [illegible] 16 [illegible]

[illegible] 400 చిత్రాలు [illegible]

[illegible] ★

సానుభూతి

27-8-89 తేది మైపాడు బీచ్‌లో ప్రమాదవశాత్తు మరణించిన [illegible] శ్రీనివాసరేజ ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ వారి తండ్రి శ్రీ చదలవాడ కృష్ణమూర్తిగారికి (అధ్యక్షుడు మండల ప్రజాపరిషత్ నాయుడుపేట) కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము.

వై. వి. కృష్ణయ్య, ప్రిన్సిపాల్
ప్రభాత్ ఇంగ్లీష్ మీడియం స్కూలు, [illegible]-నెల్లూరు
మరియు కుటుంబ సభ్యులు



అక్కన నాగేశ్వరరావు — హేమలత
(వీరి వివాహం 18 తేదీ నెల్లూరులో జరిగింది.)

పెండ్లిండ్లు

(10వ పేజీ తరువాయి)

శ్రీ దయాకర్ రాజశేఖర్, ఇంజనీరు ఆర్. శైలేంద్ర వివాహం 13 తేదీ గజ్వేల్ వద్ద తిలో జరిగింది. డి ఆర్, కె.వి. ఆర్, దయాకరిగారలు సాక్షి సంతకాలు చేశారు. రిసెప్షను జరిగింది.

• • •

అరబ్ దేశాల్లో ఇంజనీరుగా వున్న నెల్లూరు నగరీయుడు శ్రీ పి రమణారెడ్డి కుమార్తె శ్రీమ బి .ఎస్సి., రేగుంటపాడు శ్రీ కొల్లకుమ రఘురామిరెడ్డి కుమారుడు, స్కేర్ మైక్ గాంధై ద్వైరెక్టరు నిరంజన్ బి.టెక్ వివాహం 16 తేదీ టవున్ హాలులో జరిగింది.

• • •

నెల్లూరు అడ్వొకేటు శ్రీ కెంచెం నారాయణరావు కుమార్తె విష్ణుప్రియ; వరంగల్ జిల్లా - హరిపరాల కాకతీయ గ్రామీణ బ్యాంకు బ్రాంచి మేనేజరు హయగ్రీవరావు ఎం. ఎస్ సి. (అగ్రి) వివాహం 20 తేదీ తిరుమలలో జరిగింది

• • •

విడవలూరు గ్రామస్తులకు తలలోనాల్కగా, కాంగ్రెస్‌కు అండగావున్న కీర్తిశేషులు ఎం. రాధాకృష్ణారెడ్డి కుమారుడు, తండ్రికి తగిన తనయుడని మంచిపేరు తెచ్చుకున్న సాయిమోహన్ రెడ్డి; విడవలూరు. శ్రీ మోదెం దయాకరరెడ్డి కుమార్తె సుప్రియ వివాహం 25 తేదీ శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో జరిగింది. ఈ సందర్భంలో సాయిమోహన్ రెడ్డి 27 తేదీ విడవలూరులో కమ్మని విందు చేశారు.

• • •

కమిషన్లకు కక్కుర్తిపడ్డావని నిజాయితీ పరుడైన వరుగుపాడు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, పౌరుషవంతుడై నవీలో గ్రామస్థ శ్రీ కొడ్డెం వెంకటకృష్ణయ్య కుమారుడు రవికుమార్ బి కాం, బి ఎల్., ఒత్తూరుజిల్లా పెదపుప్పరపల్లి-స్వర్గీయ పి. కోదండపాణి కుమార్తె కృష్ణకుమారి బి.ఎ. వివాహం 31వ తేదీ నెల్లూరు-ఇందిరాభవన్‌లో జరిగింది

• • •

ఆర్ టి ఓ ఆఫీసు సూపరింటెండెంటు శ్రీ అక్కన దండపాణి కుమారుడు నాగేశ్వరరావు; శ్రీ బండి పెంచలరావు కుమార్తె హేమలత వివాహం 18 తేదీ నెల్లూరు ఆంధ్రసభ భవనంలో జరిగింది.

• • •

టప్పాకాయల ఎగుమతి సుప్రసిద్ధ ఫ్యాక్టరీ - ల పరిశీలనీయుడు, ముంబాయి శ్రీ రాజశేఖరుల కుమార్తె వాణి శ్రీ బి. కాం., కావలి. శ్రీ అమరా కొండయ్య కుమారుడు జాస్సు బ్రహ్మయ్యం బి కాం వివాహం 20 తేదీ నెల్లూరు సంతపేట మంగాడు అమ్మ బ్రహ్మసత్రంలో జరిగింది.

• • •

పత్తేఖాన్ పేట, మాజీ మునిసిపల్ కౌన్సిలరు. సౌమ్యుడు సహృదయుడు శ్రీ గాదం శేషయ్య పుత్రుడు రాజేంద్ర బాబు; శ్రీ చెరుకూరు రఘురామయ్య పుత్రిక ఉషారాణి వివాహం 20 తేదీ శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో జరిగింది

• • •

నెల్లూరుపాలెం ఇరాంప్రైతుల పోరాటంలో గర్జిల్లి శిలబడిన రైతులలో ఒకరైన శ్రీ శ్రీ నెల్లూరు లింగారెడ్డి మనుమరాలు, వెంకయ్య కుమార్తె పద్మ; అల్లూరుపేట మండలం పల్లిపాలెంవాసి శ్రీ కవిగిరి పుల్లయ్య కుమారుడు వెంకయ్య పెళ్లి 20 తేదీ వసువుకాట జరిగింది.

• • •

గూడూరు - శ్రీ సూపిలి దశరథ రామనాయుడు పుత్రుడు మధుసూదన రావు; పొన్నూరు - శ్రీ వల్లూరు వెంగయ్య నాయుడు కుమార్తె మాధవి వివాహం 18 తేదీ గూడూరు సంగం థియేటర్ లో జరిగింది.

• • •

తల్లిదండ్రులను దైవ సమానులుగా చూడుకోవడంలో నేతాడు, పెద్దలపట్ల వినయ విధేయతలతో వర్తిస్తూ పాపభీతి సహాయ శీలత గలిగిన బుద్ధిమంతుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ వుద్యోగి రవీంద్రనాథరెడ్డి; ఆత్మకూరు - శ్రీ గొట్టిగుండాల దశరథ రామిరెడ్డి కుమార్తె సుజాత వివాహం 16 తేదీ ఆత్మకూరు కోదండరామస్వామి ఆలయంలో జరిగింది.

• • •

కొండాపురం మండలం పార్లపల్లివాసి శ్రీ మామిళ్ళపల్లి బ్రహ్మయ్యనాయుడు పుత్రుడు వెంకటేశ్వర్లు ఎ.ఎం.ఐ. చిన వసని. శ్రీ శ్రీ క్షీరాబ్ధి కోటయ్య నాయుడు కుమార్తె వెంకటరత్నమ్మ వివాహం 26 తేదీ వధువు గృహంలో జరిగింది ✱

నూటికి నూరుపాళ్ళు నవ్వుల చిత్రం
వింతదొంగలు

చిత్రంపేరు "వింతదొంగలు" అనగానే ఇది చాలా గమ్మత్తుగా తీసిన చిత్రమనిపిస్తుంది దీనికితోడు చిత్రం ప్రారంభానికి ముందు "నవ్వుకోండి ప్రేక్షకులారా, హాయిగా నవ్వుకోండి"-అని విన్నవిస్తారు. దీన్నిబట్టిగూడా ఈ చిత్రంలో హాస్యరసంపాలు ఎక్కువగా వుందనో లేక ఇది పూర్తి హాస్యరసభరిత చిత్రమనో భావించవలసివస్తుంది. చిత్రం చూచిన వారికి ఇది పూర్తి వినోదాత్మక చిత్రమని తెలుస్తుంది.

చిత్ర సమీక్ష
గ్రిద్దలూరు గోపాలరావు

చిత్రంలో హాస్యం బాగా పండించేందుకు ఆర్. కె. ఆర్ యూనిట్‌వారి కథారచన; తరణి, సంభాషణల పోకడ దానికి అనువుగా సాగాయి. అంతేకాకుండా ప్రతి పాత్రనూ హాస్యసృష్టికోసం ఉపయోగించారు. హాస్యం సృష్టించడంలో ఆరితేరిన అల్లు రామలింగయ్య, వేలు, రాళ్ళపల్లి, రావుగోపాలరావు వై. విజయ లాంటి ముసర్ధి నటులను నియమించారు.

నేరమూ, హింస, గూండాయిజం, పగ, ప్రతీకారంలతో నిండుకున్న చిత్రాలను ప్రేక్షకులకు ఆమోదయోగ్యంగా తయారు చేయగల దర్శకుడు కోడి రామకృష్ణ ఈ పర్యాయం పూర్తి హాస్య రసభరితమైన చిత్రాన్ని రూపొందించి ప్రేక్షకులను రంజింపచేశారు. హాస్యంలో వెకిలితనం కనిపించకుండా, ఎక్కడలోనూ అతిశేవిరికలో తయారైంది చిత్రం.

హాస్యచిత్రాల్లో కథనుగురించిగాని దాని బాగోగుల గురించిగాని ఆలోచించడం అనవసరం. ఈ చిత్రంతాలూకు కథను వినోదాత్మకంగా నడపడంలో అక్కడక్కడా కొంత బలహీనత కనిపిస్తుంది. కథలోని బలహీనత దర్శకుడు నేర్పుగా నడిపిన కథనం కప్పిపుస్తుంది. అందువల్ల ప్రేక్షకులు బాగానవ్వుకునే అవకాశముంది.

తల్లిదండ్రులులేని రాంబాబును (రాజశేఖర్) అతని ఏడేళ్ళ చెల్లెలు సీత (బేబి సుజిత) ఏలోటూలేకుండా చూడుకుంటుంది. సీతగుండెలో చిల్లి పడిందని, ఆపరేషనుకు ఏభై వేలుకావాలని డాక్టర్ చెప్తాడు. హోటల్‌సర్వరుగా పనిచేస్తున్న రాంబాబుకు అంత డబ్బు ఎలా సేకరించాలో అర్థంకాలేదు. అంని మిత్రుడు విష్ణుమూర్తి సలహామేరకు ఒక ధనవంతుని కూతురు అలక (నదియా)ను కిడ్నేప్‌చేసి "వింతదొంగలు"గా మారుతాడు. తనను కిడ్నేప్ చెయ్యడం అలక సంతోషంగా భావిస్తుంది. ఎందుచేతనంటే "వరట్ల టూరుకు" అలక అడిగిన ఏడు లక్షలు తండ్రి ఇవ్వలేదు. అందువల్ల కిడ్నాప్ చేసిన వారిద్వారా తన తండ్రినుంచి పదిలక్షలు గుంజి ఏడు తాను తీసుకొని మూడు వారికివ్వాలనుకుంటుంది. ఇలా వింత వింతగా కథసాగిపోయి అలక, రాంబాబు ప్రేమలోపడిపోయి, సీతకు ఆపరేషను విజయవంతంగా జరిగిపోయి, బలరతన చెల్లి దేవిపోయి అంతాసుఖంగాపూర్తయిపోయి మనం ఇల్లుచేరతాం.

డాక్టర్ రాజశేఖర్ సీరియస్ పాత్రల్లోనేకాక, హాస్యపాత్రల్లోనూ అందెవేసిన చెయ్యి అనిపించుకున్నాడు. నదియా చలిపిగా చలాకీగా కనపించింది. రావుగోపాలరావు, అల్లురామలింగయ్యల కాంబినేషను గొప్పగా వుంది. వేలు, రాళ్ళపల్లి, వై. విజయ హాస్యనటన చెప్పనవసరంలేదు నిర్మల చిన్న పాత్రలో చెరగని ముద్రవేసుకుంది. బేబి సుజితను ప్రత్యేకంగా ప్రశంసించక తప్పదు. వేటూరి పాటలు, చక్రవర్తి సంగీతం చక్కగా వున్నాయి. ✱

అనంతపురం ప్రిన్సిపల్ సబ్‌జడ్జి కోర్టులో
E. P. No. 18/86
O. S. No. 189/72

Between-

యం. నారాయణప్ప -డిక్రీహోల్డరు

ఎదిరి

1) రహింబీ W/O. కీర్తిశేషులు ఇమామసాబు,
2) టి. జావర్‌సాబు S/O. ఇమామసాబు,
3) అబ్బుల్‌సాబు S/O. ఇమామసాబు,
4) వన్నెసాబు S/O. ఇమామసాబు,
5) నబిరసూలు S/O. ఇమామసాబు,
6) కాశుంబీ W/O. జాన,
7) మహబూబ్‌బీ W/O. కాలహంసేన,
8) మాదుమ్‌బీ W/O. సత్తారు,
9) జాకీరాబీ W/O. జావర్‌సాబు,

-ప్రతివాదులు

1, 3, ప్రతివాదులు నారాయణపురం గ్రామం, అనంతపురం తాలూకా, 2, 4, 5, 6, 9, ప్రతివాదులు అనంతపురం గ్రామము. 7వ ప్రతివాది ఇప్పేరు గ్రామము, అనంతపురం తాలూకా, 8వ ప్రతివాది నరసాపురం గ్రామము, శింగనమల మండలము.

పై నంబరులో డిక్రీహోల్డరు తన బాకీ రాబట్టుకొను నిమిత్తం పైన కనపరచిన ప్రతివాదుల తాలూకుషెడ్యూలు దాఖలా ఆస్తిని వేలానికి కోరినాడు. వేలము 11-9-89 తేది పగలు 10-30 గంటల నుండి సాయం 5 గం॥ లోపల బహిరంగముగా వేలము జరుగును. కావలసినవారు పై తేదిన పై కోర్టులో హాజరై వేలములో పాల్గొనవచ్చును.

షెడ్యూలు

అనంతపురం రెవిన్యూ డివిజనల్, అనంతపురం సబ్ రెవిన్యూ డివిజనల్‌కు చేరిన శింగనమల తాలూకా మరియు గూగూడు గ్రామంలోనివొలము వివరములు

1. సర్వే నం. 396-1, ఎకరములు 20-98, పైకి 1/4 భాగం, హద్దులు :- తూ : రోడ్డు, ప : కొండ, ఉ : కొండ, ద : నారాయణస్వామి.

2. సర్వే నం. 38, ఎకరములు 18-40 పైకి 1/4 భాగం, హద్దులు : తూ : మసుద్ భూమి, ప : నేసేపక్కీరప్ప భూమి ఉ : రోడ్డు, ద : కొండ.

-డి. సుబ్రమణ్యం
డిక్రీహోల్డరు అడ్వకేటు

కర్నూలు జిల్లా జడ్జి కోర్టులో
O. P. No. 255/89

పెద్. రాజగోపాలరెడ్డి -అర్జీదారు

నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నంబరు అర్జీదారు తన మైనరు కుమారుడైన పెద్. సత్యనారాయణరెడ్డికు తనను గార్డియనుగా నియమించమని మరియు పిటిషను షెడ్యూలు ఆస్తిని మైనరు తరఫున అమ్ముటకు కోర్టువారి అనుమతి కోరుతూ పై అర్జీదారు అర్జీదాఖలు చేసియున్నారు. ఇందు విషయమై ఎవరికైన ఆక్షేపణలున్న ఎడల 21-9-1989 తేది ఉ॥ 10-30 గంటలకు పై కోర్టులో హాజరై తెలపుకొనవచ్చును. లేనిచో విషయము పరోక్షమున తీర్మానించబడునని ఖచ్చితముగా తెలుసుకోవలెను.

విచారణ వాయిదా : 21-9-1989

-యం వెంకోబరావు, వై. జయరాజ
అర్జీదారు తరం అడ్వకేట్లు
కోట-కర్నూలు

కావలి ప్రిం॥డి॥ము॥ కోర్టులో
O. P- No 8/89

1) పూండ్ల పద్మావతమ్మ
2) పూండ్ల విజయకుమారి
3) పుచ్చలపల్లి స్నేహలత
4) పూండ్ల భారతీదేవి
5) పూండ్ల హిమశైలకుమారి -పిటిషనర్లు

Vs.

Nil -రెస్పాండెంట్లు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునదేమనగా, ఈ నెంబరున పిటిషనర్లు చనిపోయిన పూండ్ల రమణారెడ్డికి వారసులమని, కావలి ప్రి డి. యం. వారి కోర్టు ఓ. యస్. నం. 88/87న పూండ్ల రమణారెడ్డి, కె. నరసారెడ్డిపై వేసి వున్న దావాలో దావా బాకీ రాబట్టుకొనుటకు తమకు హక్కు కలిగివున్నదని సక్సెషన్ సర్టిఫికేటు కోరి పిటిషనర్లు పిటిషను దాఖలు చేసుకొన్నందున నోటీసు నిమిత్తం 11-9-89 తేదికి వాయిదా వేయబడి వున్నది. కనుక యిందువిషయమై ఎవ్వరికైననూ ఆక్షేపణలు వున్నయెడల ఆరోజు పగలు 10 గంటలకు పై కోర్టులో హాజరై తెలపుకోవలెను లేనియెడల ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

-వై జానకిరామయ్య
పిటిషనర్ల అడ్వొకేటు

రెండవ రెక్క

(5వ పేజీ తరువా)

[illegible] ...ఆర్. ఎల్. రెడ్డి— [illegible] ... (1990 లోగా) వారికి పూర్తిచేయాలని వారి సంకల్పమని, [illegible] ... శ్రీ గోపాలరెడ్డిగారు వెలిబుచ్చారు,

కాళిదాసు [illegible] ... రూ 1116 ల విరాళంతో గోపాలరెడ్డి గారు సత్కరించారు. [illegible] ... శ్రీ గోపాలరెడ్డి, [illegible] ... విశ్వేశ్వరశాస్త్రిగారిని సత్కరించనున్నారు. ★

దేశం టిక్కెట్టు

(9వ పేజీ తరువా)

[illegible] ... ఎమ్మెల్యే అయితే, [illegible] ... కనిపిస్తున్నాయి. ★

జనవాణి

(9వ పేజీ తరువా)

[illegible] ... అధికారులకు?

నెల్లూరు —ఆర్. నారాయణరెడ్డి.

వజ్రోత్సవ సంచికను వెలువరించండి!

జమీన్‌రైతు పత్రికను 60 సంవత్సరాలు ఏ సందర్భంలోనూ ఆపకుండా, నిర్విరామంగా నడిపారు; అందరి మన్ననలకు పాత్రులైనారు.

ఇదివరకు [illegible] సంచికలు ప్రచురించేవారు. 1977 నాటి పింగళి ఉగాది సంచిక [illegible] ... అనేకం అందులో వున్నాయి. [illegible] ... వజ్రోత్సవ సంవత్సరమందు [illegible] మరొక అమూల్యమైన సంచికను వెలువరించ ప్రార్థిస్తున్నాను.

నెల్లూరు— [illegible] నారాయణరావు

STAFF & STUDENTS OF

Kora Residential College

NELLORE

DEEPLY MOURN THE TRAGIC DEMISE OF

THEIR BELOVED STUDENTS.



Ch. Sreenivasa Theja



A. Venkataramana Reddy



M. Sreenivasulu Reddy



Ch. Syamasundara Reddy

MAY THEIR SOUL REST IN PEACE

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, - Nellore 524 001